మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.manaationalistvoice.com epaper.manaationalistvoice.com

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 163 | 11 సోమవారం, మే 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

## బీఆర్ఎస్ నేత కొడుకు పెళ్లి..

### - 18 కి.మీ రోడ్డుమార్గంలో ప్రయాణించిన ప్రధాని మోదీ...



(నేషనలిస్ట్ వాయిస్)

హైదరాబాద్ పర్యటనలో మానవత్వం చాటుకున్న ప్రధాని నరేంద్ర మోదీ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కుమారుడి వివాహం కోసం తన ప్రయాణ ప్రణాళికలో మార్పు హెలికాప్టర్ ల్యాండింగ్ రద్దు చేసుకుని, 18 కిలోమీటర్లు రోడ్డు మార్గంలో ప్రయాణంపెళ్లి వేడుకకు భద్రతాపరమైన ఇబ్బందులు కలగకూడదనే ఈ నిర్ణయం రాజకీయాలకు అతీతంగా ప్రధాని చూపిన చొరవపై ప్రశంసలు ప్రధాని నరేంద్ర మోదీ తన హైదరాబాద్ పర్యటనలో పెద్ద మనసు చాటుకున్నారు.

## తమిళనాడు అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా కరుప్పయ్య

- తమిళనాడులో కొత్త ప్రభుత్వం
- రేపు ప్రమాణ స్వీకారం చేయనున్న నూతన ఎమ్మెల్యేలు
- ప్రొటెం స్పీకర్‌గా టీవీకే ఎమ్మెల్యే ఎం.వి. కరుప్పయ్య నియామకం- కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రమాణం చేయించనున్న ప్రొటెం స్పీకర్- గతంలో అన్నాడీఎంకేలో పనిచేసి, ఇటీవలే విజయ్ పార్టీలో చేరిన కరుప్పయ్య



2లో

## మోదీ పెద్ద మనసు కలవారని వాళ్లు చెబుతుంటారు...

### - ఆ పెద్ద మనసుతో సహకరించండి: మోదీకి రేవంత్ విజ్ఞప్తి



- తెలంగాణ అభివృద్ధికి ప్రధాని మోదీ సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి వినతి- గుజరాత్ మోడల్ నిర్మాణంలో మన్మోహన్ సింగ్ సహకరించినట్టే తనకు మద్దతివ్వాలని విజ్ఞప్తి- 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామని హామీ

(నేషనలిస్ట్ వాయిస్)

రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రాజెక్టులపై ప్రత్యేకంగా సమీక్షించాలని మనవితెలంగాణ అభివృద్ధికి, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు.

వివరాలు 2లో

## హైదరాబాదులో పవన్ కల్యాణ్ నివాసానికి వెళ్లి పరామర్శించిన ప్రధాని మోదీ

- హైదరాబాద్‌లో మోదీ పర్యటన
- ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న పవన్‌ను పరామర్శించిన ప్రధాని
- పవన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మోదీ
- త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష. కృతజ్ఞతలు తెలిపిన పవన్



(నేషనలిస్ట్ వాయిస్)

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించారు. హైదరాబాద్ పర్యటనలో ఉన్న ప్రధాని, ఆదివారం జూబ్లీహిల్స్‌లోని పవన్ కల్యాణ్ నివాసానికి ప్రత్యేకంగా వెళ్లారు. ఇటీవల సైనస్ సమస్య కారణంగా పవన్ శస్త్రచికిత్స చేయించుకుని, ప్రస్తుతం ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు.

వివరాలు 2లో

# నేడు తెలంగాణలో మోదీ పర్యటన..

### ● రేవంత్ రెడ్డికి ఆహ్వానం

- ఆదివారం హైదరాబాద్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరు కావాలని పిలుపు
- హెచ్ఐసీసీ నుంచి వర్చువల్‌గా పలు ప్రాజెక్టులను ప్రారంభించనున్న ప్రధాని
- కాకతీయ టెక్స్‌టైల్ పార్క్, జాతీయ రహదారుల పనులకు శ్రీకారం



(నేషనలిస్ట్ వాయిస్)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనలో పాల్గొనాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆహ్వానం పంపింది. ఆదివారం (మే 10) హైదరాబాద్‌లో ప్రధాని పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో సీఎం హాజరు కావాలని కోరుతూ కేంద్రం శనివారం ఆహ్వాన పత్రం అందజేసింది.జాతీయ రహదారుల విభాగం రీజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్ స్వయంగా ఈ ఆహ్వాన పత్రాన్ని ముఖ్యమంత్రికి అందించారు. ఆదివారం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ (ఎ×జజ) వేదికగా ప్రధాని మోదీ వర్చువల్ విధానంలో పలు కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

వివరాలు 2లో



## చంద్రబాబు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా భేటీ అయిన ప్రధాని మోదీ

- ● హైదరాబాదులో మోదీ పర్యటన
- ● జూబ్లీహిల్స్ లో చంద్రబాబు నివాసానికి వెళ్లిన మోదీ
- ● ప్రధానికి సాదర స్వాగతం పలికిన చంద్రబాబు, లోకేష్

(నేషనలిస్ట్ వాయిస్)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ హైదరాబాద్ పర్యటకు విచ్చేశారు. ఈ క్రమంలో, జూబ్లీహిల్స్ లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసానికి వెళ్లారు. తమ ఇంటికి వచ్చిన ప్రధానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుమారుడు, ఏపీ మంత్రి నారా లోకేష్ సాదర స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబుతో మోదీ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

వివరాలు 2లో

## తన పేషీలో కీలక అధికారులను నియమించుకున్న సీఎం విజయ్

- తమిళనాడు నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విజయ్
- ప్రమాణ స్వీకారం తర్వాత సీఎం కార్యాలయంలో కీలక నియామకాలు
- ముఖ్యమంత్రికి ప్రధాన కార్యదర్శిగా పి. సెంథిల్ కుమార్ నియామకం
- రెండో ప్రత్యేక కార్యదర్శిగా జి. లక్ష్మీ ప్రియకు బాధ్యతలు
- సీఎం కుర్చీలో కూర్చోబోయే ముందు భావోద్వేగానికి గురైన విజయ్




(నేషనలిస్ట్ వాయిస్)

తమిళనాడు నూతన ముఖ్యమంత్రిగా, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ ఆదివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన గంటల వ్యవధిలోనే ఆయన తన కార్యాలయంలో (సీఎంఓ) కీలక నియామకాలు చేపట్టారు. ఇద్దరు సీనియర్ ఐఏఎస్ అధికారులను తన సహాయకులుగా నియమిస్తూ తొలి ఉత్తర్వులపై సంతకాలు చేశారు.

వివరాలు 2లో

## తెలంగాణలో రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ప్రధాని మోదీ

- ● ప్రధాని మోదీ చేతుల మీదుగా తెలంగాణలో రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభం
- ● జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన
- ● భారత్ 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' వేగంతో దూసుకెళ్తోందన్న ప్రధాని మోదీ



(నేషనలిస్ట్ వాయిస్)

ఈ ప్రాజెక్టులతో కనెక్టివిటీ మెరుగుపడి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని హామీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా తెలంగాణలో సుమారు రూ. 9,400 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

వివరాలు 2లో

# చంద్రబాబు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా భేటీ అయిన ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

దాదాపు గంట పాటు జరిగిన సమావేశంలో పలు ముఖ్యమైన అంశాలపై చర్చించుకున్నారు. ఈ భేటీలో ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ పాలన, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు సమాచారం. అదే సమయంలో, తెలంగాణలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలపై మాట్లాడుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాజకీయాలపై ప్రత్యేక దృష్టి సారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో, తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన కీలక అంశాల నేపథ్యంలో ఈ భేటీ జరగడం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. అంతకుముందు, ప్రధాని మోదీ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ గచ్చిబౌలిలో సింధు ఆసుపత్రిని ప్రారంభించారు. ఆసుపత్రి ప్రాంగణంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సింధు ఆసుపత్రిని పరిశీలించారు.

# తెలంగాణలో రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ప్రధాని ప్రారంభించిన, శంకుస్థాపన చేసిన కీలక ప్రాజెక్టుల వివరాలు ఇవి: హైదరాబాద్-పనాజీ ఎకనామిక్ కారిడార్: ఇందులో భాగంగా సూరారం నుంచి మహబూబ్‌నగర్ వరకు రూ. 3,180 కోట్లతో 84 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులు. కాజీపేట-విజయవాడ మల్టీ-ట్రాకింగ్: ఈ ప్రాజెక్టులో భాగంగా రూ. 1,200 కోట్లతో నిర్మించిన 118 కిలోమీటర్ల రైల్వే లైన్లను జాతికి అంకితం చేశారు. కాజీపేట రైల్ అండర్ బైపాస్: కాజీపేట జంక్షన్‌లో రైళ్ల రాకపోకలను సులభతరం చేసేందుకు రూ. 2,300 కోట్లతో నిర్మించిన 21 కిలోమీటర్ల బైపాస్‌ను ప్రారంభించారు. గ్రీన్‌ఫీల్డ్ పీఓఎల్ టెర్మినల్: మల్కాపూర్‌లో ఇండియన్ ఆయిల్ ఆధ్వర్యంలో నిర్మించిన గ్రీన్‌ఫీల్డ్ పెట్రోలియం, ఆయిల్, లూబ్రికెంట్స్ (పీఓఎల్) టెర్మినల్‌ను ప్రారంభించారు. పీఎం మిత్ర పార్క్: వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో రూ. 1,700 కోట్లతో ఏర్పాటు చేయనున్న పీఎం మిత్ర పార్కుకు శంకుస్థాపన చేశారు.

**ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగం**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. "నేటి భారత్ 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' మీద నడుస్తోంది. అదే సమయంలో ఆధునిక మౌలిక సదుపాయాలను కూడా వేగంగా నిర్మిస్తోంది. ఈ రోజు శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులు వేలాది ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తాయి, తెలంగాణ కనెక్టివిటీని మరింత బలోపేతం చేస్తాయి" అని మోదీ అన్నారు. "ఒకప్పుడు ప్రపంచంలో భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నప్పుడు, మన టెక్స్‌టైల్ పరిశ్రమ కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు వరంగల్‌లోని పీఎం మిత్ర పార్క్ దేశంలో టెక్స్‌టైల్ విప్లవాన్ని వేగవంతం చేస్తుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. "గత 12 ఏళ్లుగా ఆధునిక కనెక్టివిటీకి మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాలు... ఇలా ప్రతి రవాణా మార్గంపై అపూర్వమైన పెట్టుబడులు పెడుతున్నాం. గత 11 ఏళ్లలో తెలంగాణలో జాతీయ రహదారుల నెట్‌వర్క్ రెట్టింపు అయింది. కేవలం జాతీయ రహదారుల కోసమే సుమారు రూ. 1.75 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టాం" అని వివరించారు. రైల్వే బడ్జెట్‌పై మాట్లాడుతూ, "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రైల్వే బడ్జెట్ రూ. 1,000 కోట్ల కంటే తక్కువగా ఉండేది. కానీ నేడు ఒక్క తెలంగాణకే ఈ ఏడాది రూ. 5,500 కోట్ల బడ్జెట్ కేటాయించాం. ప్రస్తుతం రాష్ట్రంలో రూ. 50,000 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి" అని తెలిపారు.

ప్రపంచంలో ఇంధన భద్రత ప్రాముఖ్యత పెరిగిందని, అందుకే తమ ప్రభుత్వం దీనిపై భారీగా పెట్టుబడులు పెడుతోందని చెప్పారు. సౌరశక్తిలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామి దేశాల్లో ఒకటిగా నిలిచిందని అన్నారు. "ఈ మౌలిక సదుపాయాల కోసం కేంద్ర ప్రభుత్వం వేల కోట్లు పెట్టుబడి పెడుతోంది. ఇది తెలంగాణ యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. తెలంగాణలోని ప్రతి కుటుంబ సభ్యుని కలలను నెరవేర్చడానికి కేంద్ర ప్రభుత్వం మరింత వేగంతో పని చేస్తుందని హామీ ఇస్తున్నాను" అని ప్రధాని తన ప్రసంగాన్ని ముగించారు.

# తమిళనాడు అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా కరుప్పయ్య

మొదటిపేజీ తరువాయి

తమిళనాడు అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా తమిళగ వెట్రి కళగం (టీవీకే) ఎమ్మెల్యే ఎం.వి. కరుప్పయ్య నియమితులయ్యారు. సోమవారం నాడు, కొత్తగా ఎన్నికైన సభ సమావేశం కానున్న నేపథ్యంలో, ఈ నియామకం జరిగింది. గతంలో అన్నాడీఎంకేలో కీలక నేతగా ఉన్న ఆయన, ఆ పార్టీలో ప్రాధాన్యత తగ్గడంతో ఈ ఏడాది ప్రారంభంలో విజయ్ నేతృత్వంలోని టీవీకేలో చేరారు. ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే 108 స్థానాలు గెలిచి అతిపెద్ద పార్టీగా అవతరించిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్, వీసీకే, సీపీఐ, సీపీఎం, ఐయూఎంఎల్ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, దశాబ్దాల డీఎంకే, అన్నాడీఎంకే ఆధిపత్యానికి తెరదించింది. ఆదివారం ఉదయం చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్, ముఖ్యమంత్రిగా విజయ్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆయనతో పాటు మరో 9 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే విజయ్.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, "సింగా పెన్" ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు, మాదకద్రవ్యాల నిరోధక ప్రత్యేక విభాగం ఏర్పాటుకు సంబంధించిన మూడు కీలక ఫైళ్లపై తొలి సంతకాలు చేశారు. ఈ పరిణామాల మధ్య, చోళవందాన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అయిన కరుప్పయ్యను ప్రొటెం స్పీకర్‌గా నియమించారు. ఆయన కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయించడంతో పాటు, సభ తొలి సమావేశాలను పర్యవేక్షిస్తారు. 1980 నుంచి అన్నాడీఎంకేలో ఉన్న కరుప్పయ్య, 2011లో ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే, 2016, 2021 ఎన్నికల్లో టికెట్ లభించకపోవడంతో అసంతృప్తికి గురయ్యారు. ఈ క్రమంలో టీవీకేలో చేరారు. 2026 ఎన్నికల్లో టీవీకే అభ్యర్థిగా చోళవందాన్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు.

# మోదీ పెద్ద మనసు కలవారని వాళ్లు చెబుతుంటారు...

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా హెచ్ఐసీసీలో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి హిందీలో ప్రసంగించి అందరి దృష్టిని ఆకర్షించారు. దేశాభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తామని స్పష్టం చేస్తూనే, తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలను ప్రధాని ముందుంచారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడూ మోదీ చాలా పెద్ద మనసున్న వారని చెబుతుంటారు, ఆ పెద్ద మనసుతో తెలంగాణ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని మోదీని రేవంత్ కోరారు. దేశ ప్రగతికి సంబంధించిన విషయాల్లో రాజకీయాలు చేయబోమని, వికసిత్ భారత్ నిర్మాణంలో తెలంగాణను భాగస్వామిని చేస్తామని ఆయన ప్రధానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం కేవలం కేంద్ర ప్రభుత్వానిది కాదని, ఇది తెలంగాణ అభివృద్ధి ఉత్సవమని రేవంత్ రెడ్డి అన్నారు. "ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని ప్రకటించిన రోజే, దానికి అనుగుణంగా మేం 'తెలంగాణ రైజింగ్ 2047' పాలసీ డాక్యుమెంట్‌ను విడుదల చేశాం. దేశాన్ని 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న మీ కలను సాకారం చేయడంలో తెలంగాణ 10% వాటాను అందిస్తుంది. దేశ జనాభాలో 3% కంటే తక్కువ ఉన్నప్పటికీ, దేశ జీడీపీలో 5% వాటాను తెలంగాణ అందిస్తోంది. రానున్న రోజుల్లో దీన్ని 10 శాతానికి పెంచడమే మా లక్ష్యం" అని వివరించారు. ఈ లక్ష్య సాధన కోసం ఒక ఆసక్తికరమైన పోలికను ప్రధాని ముందుంచారు. "గతంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు, మీరు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆనాడు మీ 'గుజరాత్ మోడల్'కు ఆయన సహకరించారు. ఇప్పుడు మీరు ప్రధానిగా ఉండగా, నేను ముఖ్యమంత్రిగా ఉన్నాను. రాష్ట్ర ప్రజలు నాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. రానున్న పదేళ్లలో 'తెలంగాణ మోడల్' నిర్మించి, 2034 నాటికి రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి మీ ఆశీస్సులు, సహకారం ఎంతో అవసరం" అని రేవంత్ విజ్ఞప్తి చేశారు. దేశానికి ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్ నగరాలు గ్రోత్ ఇంజన్ల వంటివని, ఈ నగరాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ నగరాల నుంచి వచ్చే అభివృద్ధి ప్రతిపాదనలకు సత్వరమే అనుమతులు ఇచ్చేందుకు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ)లో ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ లేదా సింగిల్ విండో వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణకు అత్యంత కీలకమైన రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో రైలు విస్తరణ, మూసీ నది సుందరీకరణ, ఫ్యూచర్ సిటీ రేడియల్ రోడ్లు, హైదరాబాద్-మచిలీపట్నం పోర్టు మధ్య 12 లైన్ల ఎక్స్‌ప్రెస్ హైవే, రైల్వే లైన్ వంటి పెండింగ్ ప్రాజెక్టులను సీఎం రేవంత్ ప్రస్తావించారు. "ఈ ప్రాజెక్టులపై చర్చించేందుకు తెలంగాణ కోసం ఒక రెండు గంటల సమయం కేటాయించి ప్రత్యేక సమీక్ష నిర్వహించండి. మా ప్రతిపాదనలన్నింటినీ మీ ముందు ఉంచుతాం" అని కోరారు.

# బీఆర్ఎస్ నేత కొడుకు పెళ్లి.. 18 కి.మీ రోడ్డుమార్గంలో ప్రయాణించిన ప్రధాని మోదీ...

మొదటిపేజీ తరువాయి

ఒక వివాహ వేడుకకు తన వల్ల ఎలాంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో, చివరి నిమిషంలో తన ప్రయాణ ప్రణాళికను మార్చుకుని అందరి మన్ననలు పొందారు. రాజకీయాలకు అతీతంగా ఆయన తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే, ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ తెలంగాణకు వచ్చారు. షెడ్యూల్ ప్రకారం, ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్ హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో ఉన్న హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ)లో ల్యాండ్ కావాల్సి ఉంది. అయితే, అదే ప్రాంగణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎం.సి. కోటిరెడ్డి కుమారుడు అజిత్ రెడ్డి, ఐపీఎస్ అధికారిణి లక్ష్మీ సౌజన్యల వివాహం జరగాల్సి ఉంది. ఈ విషయం ప్రధాని దృష్టికి వెళ్లగానే, ఆయన వెంటనే స్పందించారు. తన భద్రతా ఏర్పాట్ల వల్ల పెళ్లికి హాజరయ్యే దాదాపు 5,000 మంది అతిథులకు, కుటుంబ సభ్యులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదని అధికారులను ఆదేశించారు. ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని సూచించారు. దీంతో అధికారులు హెలికాప్టర్ ల్యాండింగ్‌ను మరోచోటికి మార్చి, అక్కడి నుంచి ప్రధాని దాదాపు 18 కిలోమీటర్ల దూరం రోడ్డు మార్గంలో ప్రయాణించి కార్యక్రమ వేదికకు చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా, ప్రధాని మోదీ తెలంగాణలో రూ. 9,400 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. వరంగల్‌లో ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి 'పీఎం మిత్ర పార్క్' (కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్), మహబూబ్‌నగర్-గూడెబెల్లూరు మధ్య 167వ నంబరు జాతీయ రహదారి నాలుగు లైన్ల విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు.

# హైదరాబాదులో పవన్ కల్యాణ్ నివాసానికి వెళ్లి పరామర్శించిన ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్‌ను కలుసుకున్న ప్రధాని మోదీ, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకుని, తిరిగి ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టాలని ఆకాంక్షించారు. తన కోసం స్వయంగా ఇంటికి వచ్చి పరామర్శించడం పట్ల పవన్ కల్యాణ్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీకి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పవన్‌ను పరామర్శించిన అనంతరం, ప్రధాని మోదీ జూబ్లీహిల్స్ లోనే ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసానికి వెళ్లారు.

# నేడు తెలంగాణలో మోదీ పర్యటన.. రేవంత్ రెడ్డికి ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి

వీటిలో వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ప్రారంభోత్సవం, హైదరాబాద్-పనాజీ ఎకనామిక్ కారిడార్‌లో భాగంగా గూడెబల్లూరు-మహబూబ్‌నగర్ నాలుగు వరుసల రహదారికి శంకుస్థాపన, కాజీపేట-విజయవాడ మల్టీ ట్రాకింగ్ రైల్వే పనుల ప్రారంభం వంటివి ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో ప్రధాని పర్యటనల సందర్భంగా ప్రోటోకాల్ వివాదాలు తలెత్తిన నేపథ్యంలో, ఈసారి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంప్రదాయాన్ని పాటించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. సమాచారం ప్రకారం, సీఎం రేవంత్ రెడ్డి బేగంపేట విమానాశ్రయంలో ప్రధానికి స్వాగతం పలికి, హెచ్ఐసీసీలో జరిగే అధికారిక కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంది.

# తన పేషీలో కీలక అధికారులను నియమించుకున్న సీఎం విజయ్

మొదటిపేజీ తరువాయి

ఆరోగ్య శాఖ కార్యదర్శిగా పనిచేసిన సీనియర్ ఐఏఎస్ అధికారి పి. సెంథిల్ కుమార్‌ను ముఖ్యమంత్రికి ప్రధాన కార్యదర్శిగా (స్పెషల్ సెక్రటరీ-1) నియమించారు. అదేవిధంగా, ఆది ద్రావిడ సంక్షేమ శాఖ కార్యదర్శిగా ఉన్న జి. లక్ష్మీ ప్రియను ముఖ్యమంత్రికి రెండో ప్రత్యేక కార్యదర్శిగా (స్పెషల్ సెక్రటరీ-2) నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. త్వరలోనే మూడో ప్రత్యేక కార్యదర్శి నియామకం కూడా ఉంటుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. సాధారణంగా తమిళనాడు ముఖ్యమంత్రి కార్యాలయంలో ముగ్గురు ప్రత్యేక కార్యదర్శులు విధులు నిర్వర్తిస్తారు. అంతకుముందు, జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం విజయ్ నేరుగా సచివాలయానికి చేరుకున్నారు. అక్కడ పోలీసులు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి ఛాంబర్‌లోకి ప్రవేశించిన ఆయన, తొలిసారిగా సీఎం కుర్చీలో కూర్చునే ముందు కాస్త భావోద్వేగానికి గురయ్యారు. ఆ సమయంలో సీనియర్ మంత్రి కె.ఏ. సెంగొట్టయ్యన్ ఆయనను ప్రోత్సహించడంతో, విజయ్ చిరునవ్వుతో తన కుర్చీలో ఆసీనులయ్యారు. అసెంబ్లీ కార్యదర్శి శ్రీనివాసన్‌తో పాటు పలువురు సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నూతన ముఖ్యమంత్రిని కలిసి అభినందనలు తెలిపారు. ఈ నియామకాలను గత డీఎంకే ప్రభుత్వం నుంచి పరిపాలన మార్పులో భాగంగా చూస్తున్నారు. స్టాలిన్ హయాంలో ఉదయచంద్రన్, షణ్ముగం, అను జార్జ్ వంటి అధికారులు సీఎంఓలో పనిచేసిన విషయం తెలిసిందే.

# భాదిత కుటుంబనికి ఆర్థిక సహాయం అందించిన

## - సర్పంచ్ చొప్పదండి అనూష రాజేష్

**దండేపల్లి మే-10 (నేషనలిస్ట్ వాయిస్)**

దండేపల్లి మండలం మేదరిపేట గ్రామపంచాయతీ కీ చెందిన దాసరి లింగన్న మూడు రోజుల క్రితం మరణించగా ఆదివారం కుటుంబసభ్యులని పరామర్శించి 5,000/25 రూపాయలు 25 కిలోల బియ్యం ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ చొప్పదండి అనూష రాజేష్ కార్యక్రమం లో కుమ్మరి వినోద్ కుమార్, బలుసు వినోద్, కోటగిరి రాము, ప్రశాంత్



# మదర్స్ డే వేడుకల్లో వృద్ధ మహిళలకు సన్మానం

**బయ్యారం (నేషనలిస్ట్ వాయిస్)మే 10.**

బయ్యారం మండల కేంద్రంలో మదర్స్ డే వేడుకల్లో వృద్ధ మహిళలతో మమేకమై మాతృదినోత్సవ వేడుకలు ఎంతో ఆప్యాయంగా, భావోద్వేగభరితంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలె, జ్యోతి రావు పూలె విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆరుకట్ల భద్రమ్మ, రామసాని పిచ్చమ్మ ని మాతృ దినోత్సవం సందర్భంగా షాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా తెలంగాణ కార్మిక సమాఖ్య అధ్యక్షురాలు నందిపాటి భవాని మాట్లాడుతూ నిస్వార్థమైన ప్రేమకు నిలువుటద్దం అమ్మ. బిడ్డల ఎదుగుదల కోసం తన జీవితాన్నే ధారబోసే ప్రతి తల్లికి మాతృదినోత్సవ శుభాకాంక్షలు. సమాజ నిర్మాణంలో తల్లుల పాత్ర వెలకట్టలేనిది అని పేర్కొన్నారు. మాతృమూర్తుల పట్ల గౌరవం, ప్రేమను చాటేలా నిర్వహించిన కార్యక్రమం స్థానికులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కొండపల్లి లక్ష్మి, నాయిని శ్రీనివాస్ రెడ్డి, కాసం ఉప్పల్ రెడ్డి, భద్రమ్మ, నలబోలు లీలావతి, ఆకునూరి సూర్యనారాయణ, నాదేండ్ల పద్మ, తాటి జనార్ధన్, రామగిరి వెంకటేశ్వర్లు, పెద్ద బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



# కల్లాలలో వరి.ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

## అమాలి కార్మికుల కొరతను నివారించాలి
## కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా
## సిపిఎం జిల్లా కార్యదర్శి ము శం రమేష్

**(నేషనలిస్ట్ వాయిస్) జిల్లా ప్రతినిధి మే 10**

సిపిఎం పార్టీలో ఆధ్వర్యంలో పెద్దూరు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాలో అనేక వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నిల్వ లు విపరీతంగా పేరుకుపోవడం జరిగింది ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోకపోవడం రైతన్నలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు మల్ల మల్ల మాడే ఎండల్లో దినదిన గండంగా రైతన్నల పరిస్థితి మారింది వరి కోతలు కోసి 20 రోజులు దాటిపోయిన కూడా ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు కుప్పలుగా పోసిన ధాన్యాన్ని రోజు నేర్పుతూ వడగాల్ల దెబ్బకు రైతులు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు రైస్ మిల్లు ధాన్యాన్ని దిగుమతి చేసుకోకపోవడం లారీలు రాకపోవడం ముఖ్యంగా హమాలీ కార్మికుల కొరత వలన తూకం వేయడానికి రోజుల తరబడి వేచి చూడవలసిన పరిస్థితి అకాల వర్షాలు కురిస్తే ధాన్యం తడిసిపోతుందని భయపడి పోతున్న రైతుల బాధలు ప్రభుత్వానికి కనబడుట లేవు రోజు రైతు ల కోసమే అన్ని చేస్తున్నామన్న ప్రభుత్వాలు. ప్రతి పంటకు ఇదే పరిస్థితి కొనసాగుతుంది పంట పండించడానికి నాలుగు



మాసాలు కష్టపడిన రైతుకు ధాన్యాన్ని అమ్ముకునేందుకు అంతకన్నా ఎక్కువ కష్టపడవల పరిస్థితి ఏర్పడ్డది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి వలన రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి. హమాలీ కార్మికులను ఏర్పాటు చేయాలి వారికి సరైన వేతనం అందించాలి రైస్ మిల్ లో వెంట వెంట దిగుమతి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మే 11వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఇట్టి ధర్నాలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి సిపిఎం జిల్లా నాయకులు సూరం పద్మ. అన్నదాస్ గణేష్ ఎలిగేటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# కాశి విశ్వేశ్వర స్వామి ఆలయ పునః ప్రతిష్ట మహోత్సం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) మే 10**

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కైకొండాయిగూడెంలోని శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ పునఃప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఆశీర్వదించారు. మంత్రి పొంగులేటికి ప్రజలు, నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు నాగటీ. ఉపేందర్. కార్పొరేటర్ ఉసేన్ యలమందల జగదీష్ తదితరులు పాల్గొన్నారు





# "మైండ్ అండ్ మెరిట్ అవార్డ్ అందుకున్న సైకాలజిస్ట్ పున్నంచందర్"

**(నేషనలిస్ట్ వాయిస్) జిల్లా ప్రతినిధి మే 10**

మానసిక ఆరోగ్య రంగంలో గత 16 సంవత్సరాలుగా విశేష సేవలు అందిస్తున్న ప్రముఖ సైకాలజిస్ట్ కనుకుంట్ల పున్నంచందర్‌కు ప్రతిష్టాత్మక "మైండ్ అండ్ మెరిట్ అవార్డ్" ప్రదానం చేయబడింది. తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ అవార్డును అందజేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు మోత్కూరి రామచందర్ తెలిపారు. హైదరాబాద్‌లోని ఫిలిం నగర్ కల్చరల్ సెంటర్ లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి, గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ మంత్రి, జాతీయ మహిళా కమీషన్ చైర్మన్ త్రిపురాణ వెంకటరత్నం చేతుల మీదుగా కనుకుంట్ల పున్నంచందర్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మానసిక ఆరోగ్య నిపుణులు, సామాజిక కార్యకర్తలు, తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ సభ్యులు పున్నంచందర్‌ను అభినందించారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, విద్యార్థులు, యువత, కుటుంబాలకు కౌన్సెలింగ్ సేవలు అందించడం, ఆత్మహత్యల నివారణపై అవగాహన కల్పించడం వంటి సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కనుకుంట్ల పున్నంచందర్ మాట్లాడుతూ, ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా మానసిక ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా కృషి కొనసాగిస్తానని తెలిపారు.



# ప్రధాని మోదీ సభకు భారీగా తరలిన సిరిసిల్ల బీజేపీ శ్రేణులు

## - తెలంగాణ అభివృద్ధికి మోదీ కట్టుబాటు :
## - బీజేపీ పట్టణ అధ్యక్షుడు ధుమాల శ్రీకాంత్

**(నేషనలిస్ట్ వాయిస్) జిల్లా ప్రతినిధి మే 10**

సిరిసిల్ల పట్టణం నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌కు బయలుదేరారు. ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన సందర్భంగా నిర్వహించనున్న సభకు హాజరయ్యేందుకు పెద్ద ఎత్తున తరలి వెళ్లినట్లు బీజేపీ పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసేందుకు హైదరాబాద్‌కు వస్తున్నారని అన్నారు.




# 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలి లేనిచో ఉద్యమం తప్పదు

## - టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్న గారి నారాయణ

**(నేషనలిస్ట్ వాయిస్) జిల్లా ప్రతినిధి మే 10**

మెమో 57 అమలుపై రాష్ట్ర ప్రభుత్వ చర్య అనైతికమని, ముఖ్యమంత్రి హామీ మేరకు 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్న గారి నారాయణలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ పెన్షన్ పథకం (సిపిఎస్) అమలు తిరిగి ముందు విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఆ తదుపరి నియామకమైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని ఎంచుకునే అవకాశం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం మెమో 57 ద్వారా జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని అన్నారు. కానీ అందుకు భిన్నంగా హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయడానికి టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఇటీవల జేఏసీతో జరిపిన చర్చలు ఉపముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి కూడా 15 రోజుల్లో నిర్వహించే జీన్స్ టాప్ కౌన్సిల్ సమావేశంలో సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చి, అదే రోజు సుప్రీంకోర్టులో కేసు వేయడం అనైతికమని పేర్కొన్నారు. 2003లో నోటిఫికేషన్ విడుదలైనప్పటికీ ఇన్ సర్వీస్ టీచర్ల కోర్టు కేసుల కారణంగా నియామకాల్లో జాప్యం జరిగి 2004 సెప్టెంబర్ తర్వాత నియామకమైన 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు తప్పకుండా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టి ఆర్ టి ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ బోయన్న గారి నారాయణలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# రోడ్డు ప్రమాద బాధితుడికి అండగా నిలిచిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**(నేషనలిస్ట్ వాయిస్) జిల్లా ప్రతినిధి మే 10**

రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను తన వాహనంలో ఆస్పత్రికి తరలించిన విప్ మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించిన విప్ వేములవాడ పట్టణ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అండగా నిలిచి మానవత్వం చాటుకున్నారు..రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ రూరల్ మండలంలో పర్యటన ముగించుకుని పట్టణానికి తిరిగి వస్తున్న సమయంలో చెక్కపల్లి రోడ్డులోని పెద్దమ్మ చౌరస్తా వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది...వేములవాడ పట్టణం భగవంతరావు నగర్‌కు చెందిన ఊరడి భూమయ్య తన వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు.



# కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న జనసేన ఎమ్మెల్యేలు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి మే 10 (నేషనలిస్ట్ వాయిస్)**

తిరుమల తిరుపతిలో కొలువైన, కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారిని ఆదివారం ఉదయం విఐపి ప్రోటోకాల్ లో తాడేపల్లిగూడెం, నరసాపురం జనసేన ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్, బొమ్మిడి నాయకర్ దర్శించుకున్నారు. వీరితోపాటు తాడేపల్లిగూడెం సొసైటీ చైర్మన్ సిద్ధ వీర్రాజు, జనసేన నాయకులు కొవ్వూరు నాగేందర్ రెడ్డి, పిడుగు మోహన్ కూడా స్వామివారినిదర్శించుకున్నారు. ఎమ్మెల్యేలను టిటిడి అధికారులు సాలువతో సత్కరించి, వేద ఆశీర్వాదంతోపాటు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.



# నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన!

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సుల్తానాబాద్ మే-10 (నేషనలిస్ట్ వాయిస్)**

సుల్తానాబాద్ మండలంలోని దుబ్బపల్లి గ్రామంలో ఇరవై లక్షలతో నూతనంగా నిర్మించబోయే గ్రామ పంచాయతీ భవనానికి స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు,ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు సంవృద్ధిగా అందుతున్నాయని ప్రతీ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు అహర్నిశలు పని చేస్తున్నామన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వాటన్నిటికీ ప్రజలందరూ సహకరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, ఐదు రూపాయలకు గ్యాస్, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు ఐదు రూపాయల బోనస్ అనేక రకాల పథకాలను ప్రజలకు చేరుతున్నాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ సర్కార్ చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దుబ్బపల్లి గ్రామ సర్పంచ్, ఉమ్మెశీతల శోభ, ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్ లు గ్రామ పంచాయతీ పాలకవర్గం, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..







# కులాలకు, ప్రాంతాలకు అతీతంగా హిందువులు ఏకమవ్వాలి: వీరధర్మజ స్వామి






**హిందుత్వం ఉంటేనే దేశం నిలబడుతుంది: ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి**

**గోపినగర్ లో వైభవంగా హిందూ మహా సమ్మేళనం**

**పరిసర కాలనీలు, బస్తీలకు చెందిన 3000 మంది హిందువుల హాజరు**

**కాషాయమయమైన బీసీ హాస్టల్ ప్రాంగణం**

**శేరిలింగంపల్లి (నేషనలిస్ట్ వాయిస్) మే 10**

భారతదేశంలో ప్రత్యేకంగా హిందూ సమ్మేళనాలు చేసుకోవాల్సిన పరిస్థితికి హిందువులు చేరుకోవడం బాధాకరమని వీరధర్మజ స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. గోపినగర్ లోని బీసీ హాస్టల్ ప్రాంగణంలో హిందూ మహా సమ్మేళనం వైభవంగా జరిగింది. గోపినగర్, బాపూనగర్, నెహ్రూనగర్, ప్రశాంత్ నగర్, ఆదర్శ నగర్, డోయన్స్ కాలనీ, సుదర్శన్ నగర్, భాగ్యలక్ష్మి నగర్, ఆలిండ్ సొసైటీ లకు చెందిన దాదాపు 3,000 మంది హిందువులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దాతలుగా వ్యవహరించిన స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు కర్చర్ల ఎల్లేష్, మారబోయిన రవి యాదవ్, బిఆర్ఎస్ నాయకుడు పొట్ట నరేందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు చింతకింది రవీందర్ గౌడ్, ఆస్ట్రేలియాలో ఎంపీగా పోటీ చేసిన ప్రముఖ బిల్డర్ నిఖిల్ రెడ్డి, సాయి జ్యోతి కన్స్ట్రక్షన్స్ అధినేత రమణమూర్తి, ప్రచార రథం సమకూర్చిన దొంతి సత్యనారాయణ గౌడ్ లను హిందూ సమ్మేళనం కార్యచరణ కమిటీ ఘనంగా సత్కరించింది. అనంతరం ముఖ్యఅతిథి, సిద్దిపేట జిల్లా వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు విశ్వబ్రహ్మ శ్రీ వీరధర్మజ స్వామి వారు మాట్లాడుతూ కులాలకు, ప్రాంతాలకు అతీతంగా హిందువులు ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. కుల ప్రాంత వర్గ వర్ణ రాజకీయాల కారణంగా హిందువుల్లో ఐక్యత దెబ్బతింటున్నదని అన్నారు. సమస్య తన వరకు వస్తే తప్ప హిందువుల్లో చైతన్యం రాని పరిస్థితిలు నెలకొన్నాయని అన్నారు. మనదేశంలో ఎన్నో పార్టీలు ఉన్నాయి, హిందువుల కోసం ప్రత్యేకంగా ఒక పార్టీ అంటూ లేదని, అన్ని పార్టీలు కూడా ప్రత్యేక వర్గాల కోసం మోర్చాలు నడిపిస్తున్నాయని చురకలంటించారు. లవ్ జిహాద్ నుండి మన హిందూ యువతులను రక్షించుకోవాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులపైనే ఉందని సూచించారు. గోపినగర్ లోని గోవర్ధనగిరి పై శ్రీరాముని భవ్య మందిర నిర్మాణాన్ని చేపట్టాలని, తన వంతు బాధ్యతగా కోటి రూపాయల విరాళాలను సేకరిస్తానని బస్తీ వాసులకు వారు అభయమిచ్చారు. అనంతరం ముఖ్యవక్త, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధిపతి, టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ పూర్వ కార్యదర్శి ఆచార్య కసిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. హిందుత్వం ఉంటేనే దేశం నిలబడుతుందని అన్నారు. నిరాశ, నిస్పృహలకు లోను కాకుండా అఖండ భారత దిశగా అడుగులు వేయాలని, ఓపికతో పోరాడితే ఏదైనా సాధ్యమని అన్నారు. మహిళా వక్త సీనియర్ జర్నలిస్టు, సీత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు దేవికా రెడ్డి మాట్లాడుతూ.. పసిప్రాయం నుంచే పిల్లలకు సద్బుద్ధులు నేర్పాలని, ఆడపిల్లలకు మన హిందూ సాంప్రదాయం ప్రకారం కట్టు బొట్టు ఉండేటట్టు చూడాలన్నారు. పుట్టినరోజు వేడుకల్లో కేక్ కటింగ్ సంప్రదాయాన్ని నిరోధించాలని సూచించారు. సమ్మేళనంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నాట్య కుసుమ డాన్స్ అకాడమీ గురువు లక్కాకుల సుమలత శిష్య బృందం కూచిపూడి నృత్యంతో.. కేఎల్ఎన్ స్వామి బృందం భగవద్గీత పఠనంతో.. శివ బృందం హనుమాన్ చాలీసా పారాయణంతో సభీకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళనం కార్యాచరణ కమిటీ గౌరవాధ్యక్షులు గోపీనాథన్ పిల్లై, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాట నరసింహ గౌడ్, బెజగం కేశవులు, సలహాదారులు పూజల ప్రభాకర్, చింతకింది గోవర్ధన్ గౌడ్, రమణీయమ్మ, రాజేశ్వరమ్మ, ప్రతినిధులు రవీందర్ రెడ్డి, రంగా గౌడ్, పుట్ట వినయ్ కుమార్ గౌడ్, నాగేశ్వరరావు, లచ్చుమొల్ల పాండు గౌడ్, గోపాల్ యాదవ్, పవన్ గౌడ్, ప్రభాకర్, జగదీష్, అశోక్, సత్యనారాయణ, నరసింహ, రాజు, నిర్మల్ కుమార్, సుధాకర్, జయశంకర్, పంచాక్షరి, మధుకర్, సుమన్, అంబ చారి, అనిల్ వివిధ పార్టీల నాయకులు బస్తివాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామదేవతల పండగ!! హాజరై పూజలు చేసిన మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే మేఘారెడ్డి

**(నేషనలిస్ట్ వాయిస్) వనపర్తి జిల్లా ప్రతినిధి**

గ్రామదేవతల పండుగలు గ్రామస్తుల మధ్యన ఐక్యతను పెంపొందిస్తాయని ఈ పండగలు గ్రామస్తుల ఐక్యతను చెబుతాయని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు ఆదివారం వనపర్తి జిల్లా గ్రంధాలయాల అధ్యక్షులు గోవర్ధన్ సాగర్ ఆహ్వానం మేరకు పాన్గల్ మండలం మందాపురం గ్రామంలో నిర్వహించిన నాభి శిల పున ప్రతిష్ట కార్యక్రమానికి వారు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీల కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బండలాగుడు పోటీలకు ఒక ప్రత్యేకత ఉంటుందని ఈ పోటీల్లో పోటీపడే వృషభరాజాలను ప్రత్యేక శ్రద్ధతో పెంచుతారని వృషభరాజాలపై మక్కువ ఉన్న రైతులు మాత్రమే ఇలాంటి పోటీలలో పాల్గొంటారని వారు పేర్కొన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు మహిళలు యువకులు గ్రామ పెద్దలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బీసీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలతో నిరసన...!

**హుస్నాబాద్,(నేషనలిస్ట్ వాయిస్)**

ప్రధానమంత్రి తెలంగాణ పర్యటన సందర్భంగా బీసీల సమస్యలపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ హుస్నాబాద్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన ధర్నా నిర్వహించారు.మూడవసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా తెలంగాణకు వస్తున్న సందర్భంగా బీసీలకు న్యాయం చేయాలని, తమ హక్కులను పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకులు కోరారు. ఈ సందర్భంగా బీసీలకు సంబంధించిన పది ప్రధాన డిమాండ్లను వెల్లడించారు.చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి.తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చి అమలు చేయాలన్నారు.జనగణనలో కులగణన చేపట్టాలి.బీసీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి.కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి.బీసీ రక్షణ చట్టం తీసుకురావాలి. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను పునఃసమీక్షించాలి.మండల్ కమిషన్ సిఫార్సులను పూర్తిగా అమలు చేయాలి. ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించి, క్రిమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలి. ఉన్నత న్యాయస్థానాల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కన్వీనర్ మేకల వీరన్న యాదవ్, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి వెంకటరమణ, మహమ్మద్ హసన్, వెన్న రాజు, కౌన్సిలర్లు పూదరి వరప్రసాద్, కేశవేణి రమేష్, బోలిశెట్టి రాజు, గోపగాని శోభన్ బాబు, జేఏసీ నాయకులు ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, నాంపల్లి సమ్మయ్య, మెతుకు కొమురయ్య, చింతల రాంచంద్రం, బీఆర్ఎస్ నాయకులు బూర వెంకన్న, కాంగ్రెస్ నాయకులు పూదరి శ్రీనివాస్ గౌడ్, గట్టు రాములు గౌడ్, గట్టు శ్రీనివాస్, పూదరి శ్రీధర్, గాజుల భగవాన్ నేత, చెన్నబోయిన విద్యాసాగర్, కొండ సత్యనారాయణ, కోమటి నారాయణ, మహమ్మద్ ఇంతియాజ్, దుబాల శ్రీను, పశ్చిమట్ల వెంకటేష్, రాజ్ కుమార్, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కోఆప్షన్ సభ్యులకు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**- బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి: చందుపట్ల జనార్ధన్**

**హుజురాబాద్ 10 (నేషనలిస్ట్ వాయిస్)**

హుజురాబాద్ మున్సిపల్ కౌన్సిల్ కోఆప్షన్ సభ్యులుగా నూతనంగా నియమితులైన సభ్యులను బీసీ జేఏసీ హుజురాబాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కార్యాలయంలో బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షుడు సందేల వెంకన్నల నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.కోఆప్షన్ సభ్యులుగా ఎంపికైన గొట్టే జమదగ్ని, ఆలేటి సుశీల, ఎండీ అలీమ్ ఫరీదా బేగం మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పుల్లా రాధా, శాలువాలు, పూలమాలలతో జేఏసీ నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ.. నూతన కోఆప్షన్ సభ్యులు హుజురాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి వన్నె తెచ్చేలా పనిచేయాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రత్యేక చొరవ చూపి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.



## సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

**పీఎం శ్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల వేణుగోపాల్**

**(నేషనలిస్ట్ వాయిస్) యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 10**

యాదాద్రి భువనగిరి జిల్లా వేసవి సెలవుల్లో విద్యార్థులు శిక్షణ తీసుకుంటూ బంగారు భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల వేణుగోపాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.6 నుంచి 9 వ,తరగతి చదివే విద్యార్థుల కోసం ఆలేరు మండలంలోని కొలనుపాక జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ప్రత్యేక సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 11 నుంచి 25 వరకు ప్రతిరోజు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నారు. గేమ్స్ అండ్ స్పోర్ట్స్,డ్రాయింగ్, మ్యూజిక్, డాన్స్, యోగ శిక్షణతో పాటు ఇతర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## నేలకొండపల్లి కాంగ్రెస్‌కు కొత్త ఊపు

**మండల అధ్యక్షుడిగా కొడాలి గోవిందరావు నియామకం**

**ఖమ్మం, బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్)మే 10**



నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొడాలి గోవిందరావు నియమితులవడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. పార్టీ పట్ల నిబద్ధతతో, ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ, కార్యకర్తల విశ్వాసాన్ని సంపాదించిన నాయకుడిగా ఆయనకు ఈ కీలక బాధ్యత అప్పగించబడింది. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే కొడాలి గోవిందరావు నాయకత్వంలో నేలకొండపల్లి మండలంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.కార్యకర్తలను వి ఆర్ కే సమన్వయం చేస్తూ, ప్రజా సమస్యలపై చురుకుగా స్పందిస్తూ, పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లడంలో ఆయన సమర్థ నాయకత్వం అందిస్తారని పార్టీ శ్రేణులు విశ్వసిస్తున్నాయి. ఈ నూతన బాధ్యతలో విజయవంతంగా ముందుకు సాగుతూ, పార్టీకి మరింత కీర్తి తీసుకురావాలని, ప్రజల ఆదరణను మరింతగా పొందాలని కోరుతూ పలువురు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## క్రైకొండాయిగూడెం యువనేత 'జగదీష్' సేవా పథంలో యువ కిరణం

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) మే 10**

ఖమ్మం (క్రైకొండాయిగూడెం): రాజకీయాలంటే కేవలం పదవులు కావు, అది ప్రజలకు సేవ చేసే ఒక అద్భుతమైన వేదిక అని నిరూపిస్తున్నారు. యువనేత జగదీష్. తన మాటతో, చేతతో క్రైకొండాయిగూడెం ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న జగదీష్, తన పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు దూరంగా, అర్థవంతమైన సేవా కార్యక్రమాలతో నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలిచారు.పేదల పెన్నిధిగా.. పుట్టినరోజు వేడుకలుసాధారణంగా పుట్టినరోజు అంటే వేల రూపాయలు ఖర్చు చేసి విందులు, వినోదాలు చేసుకోవడం పరిపాటి. కానీ జగదీష్ మాత్రం తన పుట్టినరోజున పేదలకు అండగా నిలవడమే అసలైన పండుగని భావించారు.అన్నదాన కార్యక్రమాలు: నిరుపేదలకు, అభాగ్యులకు స్వయంగా అన్నదానం చేసి వారి ఆకలి తీర్చారు.ఆర్థిక సహాయం: ఆపదలో ఉన్న పేద కుటుంబాలను గుర్తించి, వారికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఆధ్యాత్మిక చింతన – సాంస్కృతిక వారధిక్రైకొండాయిగూడెంలో జరిగే ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రమంలో జగదీష్ పేరు వినిపిస్తుంది. కేవలం భక్తుడిగా మాత్రమే కాకుండా, ఒక బాధ్యతాయుతమైన కార్యకర్తగా ఆయన ముందుంటున్నారు.గ్రామంలో జరిగే ఉత్సవాలకు, ఆలయ అభివృద్ధి పనులకు తన వంతుగా భారీ విరాళాలు అందజేస్తున్నారు.భజన కార్యక్రమాలు, పండుగ వేడుకల్లో యువతను ఏకం చేస్తూ, మన సంస్కృతిని కాపాడడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు.ప్రజా సమస్యలపై నిరంతర పోరాటంయువతరం రాజకీయాల్లోకి వస్తే మార్పు ఎలా ఉంటుందో జగదీష్‌ను చూస్తే అర్థమవుతుంది. గ్రామంలోని డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాలు, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు.'

## రెచ్చిపోతున్న ఇసుక మాఫియాకు కళ్లెం వేస్తున్న జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు

**- ఇసుక డంప్ లపై జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు దాడి**

**(నేషనలిస్ట్ వాయిస్) మే 10, పినపాక ప్రతినిధి.**

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో అక్రమ ఇసుక మాఫియా ఆగడాలు రోజు రోజుకు పెట్రేగిపోతుండగా జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు మాత్రం ఉక్కుపాదం మోపుతూ మాఫియాకు చెక్ పెడుతున్నారు. చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమార్కులు ఏకంగా ముస్లిం మైనారిటీ స్కూల్ పక్కనే భారీ ఇసుక డంప్‌లు ఏర్పాటు చేసి, పినపాక పట్టినగర్ గ్రామానికి చెందిన ఓ ప్రభుత్వ ఉద్యోగి లారీల ద్వారా సుదూర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు వచ్చిన నమ్మదగిన సమాచారంతో జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం మెరుపుదాడులు నిర్వహించింది.దాడుల్లో సుమారు 30 ట్రాక్టర్ల ఇసుకను అధికారులు సీజ్ చేసి స్థానిక పోలీసు, రెవెన్యూ అధికారులకు అప్పగించారు.



# ప్రధాని మోదీ సభకు భారీ ఎత్తున తరలి వెళ్లిన కరీంనగర్ జిల్లా బిజెపి శ్రేణులు

- వాహనశ్రేణిని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**కరీంనగర్ (నేషనలిస్ట్ వాయిస్)**

హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో ఆదివారం నిర్వహించిన ప్రధాని మోదీ సభ (జనాగ్రహ సభ) కోసం కరీంనగర్ జిల్లా నుండి భారీ ఎత్తున బిజెపి శ్రేణులు తరలి వెళ్లారు. కరీంనగర్ నుండి సభ కోసం తరలి వెళ్లిన వాహనాలను బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో దాదాపు తొమ్మిది వేల కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోది రాష్ట్ర పర్యటనకు రావడం జరిగిందన్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి ప్రధానమంత్రి గా మూడో సారి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రప్రదంగా తెలంగాణ రాష్ట్రానికి విచ్చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో జనాగ్రహ సభ పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి మోది హాజరయ్యే ఈ సభను ప్రతిష్టాత్మకంగా, చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్వహించాలనే విధంగా రాష్ట్ర పార్టీ ఆలోచన చేసిందన్నారు. తెలంగాణలో బిజెపిని బలోపేతం చేసే లక్ష్యంతో , అశేష జన వాహినీ సభకు తరలివచ్చే విధంగా ప్రయత్నాలు చేసిందన్నారు. ఆ దిశలోనే జిల్లా పార్టీ ఆధ్వర్యంలో సభకు భారీ ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు 120 ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ బస్సులతో పాటు దాదాపు 500 (సొంత వాహనాలు) కార్లలో సభకు తరలి వెళ్లారన్నారు. ప్రధాని మోదీ సభ తో తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులు సంభవించే అవకాశం ఉందన్నారు. సభ అనంతరం దక్షణ భారతదేశానికి తెలంగాణ కీలక మలుపు అవుతుందని, బిజెపి కి ప్రవేశ ద్వారంగా తెలంగాణ అయ్యే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళ రమేష్ ,ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం బిజెపి సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ పుప్పాల రఘు, అసెంబ్లీ కన్వీనర్ పేరుక శ్రావణ్ ,ఇల్లంతకుంట మండల అధ్యక్షులు భూముల అనిల్, పంజాల ప్రశాంత్ ,దేశెట్టి శ్రీనివాస్ , ముత్తక్క మహేష్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




# కిట్స్ వరంగల్ లో "ప్రాజెక్ట్ ఎక్స్‌పో2026" విజయవంతం

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 10**

**(నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

వరంగల్ లోని కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్‌డబ్ల్యూ) లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్)-సిఎస్ ఎం విభాగంమే 9, 2026న బి.టెక్. చివరి సంవత్సరం విద్యార్థు ల కోసం "ప్రాజెక్ట్ ఎక్స్‌పో 2026"ను విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్య క్రమానికి విద్యార్థులు, అధ్యాపక బృందం గొప్ప ఉత్సాహంతో, చురుకైన భాగస్వామ్యంతో వచ్చారని కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ పరిశ్రమ నిపుణులు, ఇన్ఫోసిస్, హైదరాబాద్‌కు చెందిన సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్, విజయ్ కుమార్ అంబాడి, విద్యార్థులలో ఆవిష్కరణ, పరిశోధన, సాంకేతిక సృజనాత్మకత ఆచరణాత్మక అభ్యాసాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ ఎక్స్‌పోను నిర్వహించినట్లు హైలైట్ చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ), మెషిన్ లెర్నింగ్ (యం ఎల్), ఇంటెలి జెంట్ సిస్టమ్స్, స్మార్ట్ ఆటోమేషన్ వర్ధమాన సాంకేతికతల రంగాలలో విద్యార్థులు అభివృద్ధి చేసిన వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించడానికి ఈ కార్య క్రమం ఒక అద్భుతమైన వేదికను అందించింది. గౌరవ అతిథి, ఇన్ఫోసిస్, హైదరాబాద్ ప్రాజెక్ట్ మేనేజర్ సాయి కృష్ణారావు 2025- 26 (విద్యా సంవత్సరం) బి.టెక్. పూర్తిచేసిన బ్యాచ్ విద్యార్థులు ప్రాజెక్ట్ ఎక్స్‌పో టెక్నికల్ ఈవెంట్‌లో మొత్తం 35 ఎంపిక చేసిన ప్రాజెక్ట్‌లను ప్రదర్శించారు. ఈ 35 ప్రాజెక్ట్‌లలో, సిఎస్ఎం విభాగాధిపతి డా. జ్యోతి ప్రభా అప్పదురై సమర్థవంతమైన మార్గ దర్శకత్వంలో అను మాల సుశర్రై, వంగాల యశ్వంత్ సుకుమార్, కుచన శంకృష్ణ, కోడం అద్వైత్ బృంద సభ్యులు సమర్పించిన "నెక్సిస్: "ఏ మల్టీ మోడల్ ఏఐ కంపనీయన్ ఫర్ మెంటల్ హెల్త్ మానిటరింగ్ అనే ప్రాజెక్ట్‌కు ప్రత్యేక గుర్తింపు, బహుమతులు లభించాయి. ఈ ప్రాజెక్ట్ లను దాని సామాజిక ప్రాసంగికత, వినూత్న పద్ధతి వివరించ దగిన కృత్రిమ మేధస్సు సాంకేతికతలను సమర్థ వంతంగా ఉపయోగించి నందుకు ప్రశంసించబడింది. డాక్టర్ కె.వినయ్ కుమార్ సమర్థవంతమైన మార్గ దర్శకత్వంలో, శివ కృష్ణ రెడ్డి బుర్రా, నాగ తరుణ్ యెర్రా, వర్షిత కోడం, జయంత్ చంద్రగిరిలతో కూడిన విద్యార్థి బృందం సమర్పించిన, "అనారోగ్య కరమైన ఆహార ప్రకటనలపై కౌమార దశలో ఉన్నవారి ఆందోళనను అంచనా వేయడానికి ఇంటరాక్టివ్ విజువలైజేషన్‌తో కూడిన వివరించదగిన ఎ ఐ ఫ్రేమ్‌వర్క్" అనే మరో ముఖ్యమైన ఎంపికైన ప్రాజెక్ట్ అని కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. అలాగే సాంకేతిక విద్యలో ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే అండ్ కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రెటరీ, వి. సతీష్ కుమార్, అలాగే ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి టెక్నాలజీ రంగంలో సమాజానికి ఉపయోగ పడే ప్రాజెక్ట్ ఎక్స్‌పో2026" విజయవంతంగా నిర్వహించినందుకు సిఎస్ఎం విభాగం ని అభినందించారు. ఈ సాంకేతిక కార్యక్రమంలో, సిఎస్ఎం విభాగాధిపతి డాక్టర్ ఎ. జ్యోతిప్రభ, ఫ్యాకల్టీ కో..ఆర్డినేటర్లు డాక్టర్ కె. వినయ్ కుమార్, బి. హనుమంతు, ఐ. సాయి రామ కృష్ణ, ఆర్. శ్వేత, ఇ. రాజిత లతో పాటు అసోసియేట్ ప్రొఫెసర్ పి.ఆర్.ఓ డాక్టర్ డి. ప్రభాకర చారి, విద్యార్థి కో..ఆర్డినేటర్లు మహమ్మద్ షాబాజ్ మరియు వి. అశ్రీత పాల్గొనగా, విద్యార్థులు, అధ్యాపక సభ్యులు, ఆహ్వానిత అతిథులు మరియు పరిశ్రమ నిపుణులు ఉత్సాహంగా పాల్గొనడంతో ఈ కార్యక్రమం ఘన విజయం సాధించింది.



# అంగరంగ వైభవంగా హనుమాన్ శోభయాత్ర

**చిట్యాల మే 10 (నేషనలిస్ట్ వాయిస్)**

చిట్యాల మండలంలోని నైన్ పాక గ్రామంలో అంగరంగ వైభవంగా ఆదివారం రోజు గ్రామంలో హనుమాన్ దీక్ష తీసుకున్న సుమారు వందమంది హనుమాన్ స్వాములు అంగరంగ వైభవంగా హనుమాన్ శోభయాత్ర జరుపుకున్నారు గ్రామంలోని హనుమాన్ దేవాలయం నుండి యాత్రను ప్రారంభించి గ్రామంలోని అన్ని వీధుల వెంబడి జై శ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో డీజే పాటలతో ఎంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా శోభయాత్ర నిర్వహించారు ఈ యాత్రలో గ్రామంలో భక్తులు మంగళహారతో స్వాగతం పలికి స్వామివారికి పూజలు జరిపినారు గ్రామంలో ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సంతోషంగా ఉండాలని ప్రతి సంవత్సరం హనుమాన్ దీక్ష తీసుకున్న స్వాములు గ్రామంలో శోభయాత్ర జరుపుకోవడం సంతోషమని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ శోభాయాత్రలో హనుమాన్ దీక్ష సామలు సుమారు వందమంది గ్రామంలోని భక్తులు 50 మందితో ఎంతో వైభవంగా శోభ యాత్ర ను జరుపుకున్నారు



# పటాన్చెరు బీజేపీ మోడీ మహాసభ పర్యాటక

## పరేడ్‌గ్రౌండ్‌కు భారీ ర్యాలీ. 'టెలికాం బోర్డు మెంబర్, బీజేపీ జిల్లా నాయకుడు బైండ్ల కుమార్

**పటాన్చెరు /(నేషనలిస్ట్ వాయిస్)**

సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో ఈరోజు సాయంత్రం 4 గంటలకు ప్రధాని నరేంద్ర మోడీ మహాబహిరంగసభకు హాజరవుతున్నారు. ఈ సందర్భంగా పటాన్చెరు పట్టణం నుంచి మధ్యాహ్నం నుంచి భారీగా బయలుదేరిన బిజెపి శ్రేణులు టెలికాం బోర్డు మెంబర్ బైండ్ల కుమార్ నేతృత్వంలో సాయంత్రం సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.'అధిక సంఖ్యలో పాల్గొని సభను సక్సెస్ చేయాలి'టెలికాం బోర్డు మెంబర్, బీజేపీ జిల్లా నాయకుడు బైండ్ల కుమార్ మాట్లాడుతూ, "ప్రియతమ నాయకుడు ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ మహాబహిరంగసభకు బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి. మా పటాన్చెరు శ్రేణులు ముందుండి పాల్గొంటాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు న్యాయవాది అంగడి బాలరాజు, భూతరాజు రాజశేఖర్, మహేష్, బాలకృష్ణ, అర్జున్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




# రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం నశించాలి

- రైతుల ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి
- మే11న కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయాలి సిపిఎం

**జనగామ జిల్లా,మే 10 (నేషనలిస్ట్ వాయిస్)**

రైతులు పండించిన వరి, మొక్కజొన్న ధాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి మార్కెట్ కేంద్రాల్లో పోసి రోజులు తరబడి అవుతున్న రైస్ మిల్లు వద్ద రైస్ మిల్లర్లు ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ స్మారకం భవనంలో సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సదుపాయాలు కూడా లేకపోవడం అత్యంత బాధాకరమని మండిపడ్డారు. గన్ని బ్యాగులు, లారీలను సమృద్ధిగా అందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని. రుతుపవనాలు ముంచుకొస్తున్నాయని పండించిన పంటను అమ్ముకోవడానికి రైతన్నలకు కష్టాలు తప్పడం లేదని, రాత్రి అనక పగలనక కష్టపడి పండించిన ధాన్యం ఐకెపి కేంద్రాలలో రోజుల తరబడి దర్శనమిస్తున్న. రైస్ మిల్లుల వద్ద దిగుమతి కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని వారు అన్నారు, మిల్లర్లు తరుగు పేరుతో కింటాకు రెండు నుంచి మూడు కిలోల ధాన్యాన్ని కోత విధిస్తున్నారని రైతులు తెలిపారు అన్నారు. కళ్ళముందే నాణ్యమైన ఏ గ్రేడ్ ధాన్యాన్ని కూడా బి గ్రేడ్ గా మార్చి తక్కువ ధరలకు దోచుకుంటుంటే సివిల్ సప్లై అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. మిల్లులో బియ్యం సేకరణ ప్రారంభించకపోవడంతో స్థలం లేక కొత్తధాన్యం దిగుమతి కావడం లేదని, మిల్లుల వద్ద వేసి ఉన్న లారీలను వెంటనే అన్లోడ్ చేసుకొని. మిల్లులో స్థలం లేకపోతే ప్రభుత్వ గోదాంలో ధాన్యాన్ని నిల్వ చేయాలని. కొనుగోలు కేంద్రాల వద్ద పరివేక్షణ పెంచి రాంగ్ ఎంట్రీ లను సరిదిద్దాలని, రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం వైఫల్యాన్ని నిరసిస్తూ ఈ నెల 11న జనగామ కలెక్టరేట్ ముందు జరిగే భారీ ధర్నాలో రైతులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, మూస్కు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.




# జనగణన దేశ అభివృద్ధికి ఎంతో ముఖ్యమైన కార్యక్రమం - తహశీల్దార్ పుష్పలత

**రుద్రంగి (నేషనలిస్ట్ వాయిస్) మే 10.**

జనగణన కార్యక్రమంలో భాగంగా, తేది: 11.05.2026 నుండి 09.06.2026 వరకు మొదటి విడత జనగణన ప్రారంభమవుతున్న సందర్భంగా రుద్రంగి ఛార్జ్ ఆఫీసర్ మరియు తహశీల్దార్ పుష్పలత మాట్లాడుతూ,జనగణన దేశ అభివృద్ధికి ఎంతో ముఖ్యమైన కార్యక్రమమని తెలిపారు. ప్రజల సంఖ్య, కుటుంబ వివరాలు, విద్య, ఉపాధి, గృహ పరిస్థితులు వంటి వివరాలను సేకరించడం ద్వారా ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయుటకు, మౌలిక సదుపాయాల కల్పనకు మరియు బడ్జెట్ కేటాయింపులకు సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని ప్రతి కుటుంబం జనగణన సిబ్బందికి పూర్తి సహకారం అందించి సరైన సమాచారాన్ని ఇవ్వవలసిందిగా కోరారు. జనగణన సిబ్బంది మీ ఇంటికి వచ్చినప్పుడు ఎలాంటి అపోహలు లేకుండా అవసరమైన వివరాలను సరైన విధంగా తెలియజేయగలరని, అందించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు. జనగణన విజయవంతంగా నిర్వహించుట ప్రతి పౌరుని బాధ్యత అని పేర్కొంటూ, మండల ప్రజలందరూ చురుకుగా పాల్గొని ప్రభుత్వానికి సహకరించి దేశాభివృద్ధికి తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేశారు......



# పామాయిల్ తోట దహనం కేసు నమోదు

**(నేషనలిస్ట్ వాయిస్) మే 10, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం మండలం కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన పాయం నరసింహారావు కు చెందిన పామాయిల్ తోట కాలిపోయినది. అతనిపక్క చేను, రైతు పాయం రాజారావు పత్తి పంటను నరికి నిప్పు అంటించడం వలన అట్టి నిప్పు పక్కనే ఉన్న పామాయిల్ తోటకూడా అంటుకుని పంట మరియు డ్రిప్స్ పైపులు కాలిపోవడం జరిగినది దీనికి సంబంధించి సుమారు మూడు లక్షల ఆస్తి నష్టం జరిగినది దీనిపై పాయం రాజారావు పైన కేసు నమోదు చేసినట్లు సీ ఐ అశోక్ రెడ్డి తెలిపారు.



# పటాన్‌చెరు ఎండీర్ ఫౌండేషన్‌లో మాతృదినోత్సవ సేవా కార్యక్రమం

**పటాన్ చెరు/ (నేషనలిస్ట్ వాయిస్)**

ప్రపంచ మాతృదినోత్సవ సందర్భంగా నాలుగు సంవత్సరాలుగా మాతృత్వపు కొత్త ప్రయాణాన్ని ప్రారంభించిన తల్లులు, వారి బుజ్జి బిడ్డలకు బేబీ కిట్లు పంపిణీ చేశారు. పటాన్‌చెరు పట్టణంలోని ఎండీర్ ఫౌండేషన్ కార్యాలయంలో ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.

## పంపిణీ కార్యక్రమం

ఎండీర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్, ఆయన తల్లి మాద్రి తులసి లక్ష్మి పాల్గొని బాలింతలకు బేబీ కిట్లు పంపిణీ చేశారు. పృథ్వీరాజ్ మాట్లాడుతూ, "అమ్మ ప్రేమకు ప్రత్యామ్నాయం లేదు. తల్లులు కుటుంబానికి, సమాజానికి మూలస్తంభాలు" అని పేర్కొన్నారు.

# జంగారెడ్డిగూడెంలో వైభవంగా ఓణీల వేడుక

## - చిన్నారిని ఆశీర్వదించిన రాజకీయ ప్రముఖులు

**జంగారెడ్డిగూడెం:మే 10 (నేషనలిస్ట్ వాయిస్)**

స్థానిక రాజా రాణి కళ్యాణ మండపంలో పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు మరదలు కుమార్తె ఓణీల అలంకరణ వేడుక అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఆదివారం జరిగిన ఈ వేడుకకు నియోజకవర్గ స్థాయి నుండి పలువురు ప్రముఖులు హాజరై సందడి చేశారు. ఈ శుభకార్యానికి హాజరైన ప్రముఖులు చిన్నారిని నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో:టీ నర్సాపురం జడ్పిటిసి: సూరిబాబు, ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి: ఉమ్మడి తేజ బాబు,బొర్రంపాలెం ఎంపిటిసి: గంగాధర్, వైఎస్ఆర్ సీపీ నాయకులు: గంగాధర్ మరియు శివ తదితరులు పాల్గొన్నారు అలాగే కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల కోలాహలం మధ్య ఈ వేడుక కనులపండువగా సాగింది. మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు స్వయంగా అతిథులను ఆహ్వానించి, కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు. సామంతులు పూడి సూరిబాబు యువసేన సభ్యులు మరియు ఇతర కార్యకర్తలు ఈ వేడుకలో పాల్గొని సందడి చేశారు. విచ్చేసిన అతిథులకు విందు ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు.



# నేటి నుంచి 11 నుండి విద్యా వారోత్సవాలు

## - మండల విద్యాధికారి పి.బలరాం..

**దేవరకద్ర :మే 10 (నేషనలిస్ట్ వాయిస్)**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈనెల 11వ తేదీ నుండి 17 వ తేదీ వరకు విద్యా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు దేవరకద్ర మండల విద్యాధికారి పి. బలరాం ఆదివారము ఒక ప్రకటనలో తెలిపారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి సూచించారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా ఆయా గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, ప్రజా ప్రతినిధులతో విద్యాభివృద్ధిపై చర్చించాలని తెలిపారు. 13న సర్పంచులు మరియు మున్సిపల్ వార్డు మెంబర్లతో నియోజకవర్గస్థాయి సమావేశము ఉంటుందని ఆయన తెలిపారు. 14న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశమును నిర్వహించాలని తెలిపారు. మరియు ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు తేదీ 11 మే 2026 నుండి 25 మే 2026 వరకు పిఎం జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ దేవరకద్ర నందు చిత్రలేఖనం, క్రాఫ్ట్ & హ్యాండ్ స్కిల్స్, సంగీతము, స్పోకెన్ ఇంగ్లీష్, క్రీడలు పై సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశమును ఉపయోగించుకోవాలనిఆయన తెలిపారు.

# బాపట్ల నియోజకవర్గంలో విచ్చల విడిగా ఇసుక అక్రమ రవాణా

**బాపట్ల : మే 10 ( నేషనలిస్ట్ వాయిస్ )**

బాపట్ల నియోజకవర్గంలో విచ్చల విడిగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది.అనుమతులు లేకుండా పట్టపగలు ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు.సమాచారం ఇచ్చిన కూడా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు.నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకుల అండ దండలతో అక్రమ ఇసుక రవాణా నిర్వహిస్తున్నారు.ఇసుక అక్రమ రవాణాపై సమాచారం ఇచ్చిన వారి నెంబర్లను మైనింగ్ అధికారులు బ్లాక్ లో పెడుతున్నారు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి,విచ్చల విడిగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న మైనింగ్ శాఖ అధికారులు పట్టి పట్టనట్టు,కళ్ళకు కనబడనట్టు వ్యవహరిస్తున్నారు.ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.



# యర్రంపల్లిలో పోలీసుల పల్లె నిద్ర

## ప్రజల సమస్యలే పరమావధిగా

## ఏఎస్పీ సుస్మిత భరోసా






**చింతలపూడి, మే 10 (నేషనలిస్ట్ వాయిస్)**

పోలీస్ అంటే కేవలం స్టేషన్లకు పరిమితం కాకుండా ప్రజల మధ్య ఉండాలనే సంకల్పంతో ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ శ్రీకారం చుట్టిన 'ప్రజల చెంతకే పోలీస్' కార్యక్రమం యర్రంపల్లిలో సందడిగా సాగింది. జంగారెడ్డిగూడెం ఏఎస్పీ శ్రీమతి సుస్మిత రామనాధన్ ఐపీఎస్ గ్రామంలో పల్లె నిద్ర చేసి, గ్రామస్తుల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామ సభలో ఏఎస్పీ పలు కీలక హెచ్చరికలు, సూచనలు చేశారు:
నేటి డిజిటల్ యుగంలో ఆశ చూపి మోసం చేసే సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు పంచుకోవద్దని సూచించారు. అలాగే యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, చదువుపై దృష్టి పెట్టాలని కోరారు. అంతేకాకుండా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని, మైనర్లకు బైక్‌లు ఇస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామంలో మహిళలకు, యువతకు నిర్వహించిన ఆటల పోటీలు ఉత్సాహాన్ని నింపాయి. విజేతలకు బహుమతులు అందజేస్తూ.. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని ఏఎస్పీ తెలిపారు. "చదువే అత్యున్నత ఆయుధం – వ్యసన రహిత సమాజమే మన లక్ష్యం" అనే నినాదంతో యువత ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలంటే ప్రజలు పోలీసులకు సహకరించాలని, సమస్య ఏదైనా తక్షణమే ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ క్రాంతికుమార్, ఎస్ఐ సతీష్ కుమార్, గ్రామ పెద్దలు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.


# పోలవరంలో హనుమజ్జయంతి వేడుకలకు సర్వం సిద్ధం

## - మే 12న శ్రీ భక్తాంజనేయ స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు

## - భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ అర్చకుల పిలుపు

**పోలవరం, మే 10 (నేషనలిస్ట్ వాయిస్)**

ఏలూరు జిల్లా పోలవరం మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ భక్తాంజనేయ స్వామి వారి దేవస్థానంలో మే 12వ తేదీ మంగళవారం హనుమజ్జయంతి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. వైశాఖ మాస కృష్ణపక్ష దశమి, పూర్వాభాద్ర నక్షత్ర శుభ ముహూర్తాన స్వామి వారికి ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు పైడిపల్లి ఫణి కుమార్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం వేకువజాము నుండే ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. షెడ్యూల్ వివరాలు ఇలా ఉన్నాయి:
ఉదయం 4:30 గంటలకు: గణపతి పూజతో ఉత్సవాల ప్రారంభం.
అనంతరం: న్యాస పూర్వక ఏకవార పంచామృత అభిషేకం. అలాగే విశేష పూజలు: స్వామి వారికి ప్రీతిపాత్రమైన నాగవల్లి (తమలపాకు) అర్చన. అంతేకాకుండా నిరాజనం, మంత్రపుష్పములతో పూజా కార్యక్రమాలు సంపూర్ణమవుతాయి.
"హనుమజ్జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి వారిని దర్శించుకోవడం విశేష ఫలప్రదం అని అలాగే భక్తుల సౌకర్యార్థం కోసం ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది."అని పైడిపల్లి ఫణి కుమార్ శర్మ, ఆలయ అర్చకులు తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు స్వామివారి సర్వదర్శనం కల్పించబడుతుందని, అనంతరం తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని దేవస్థానం



కమిటీ కోరింది.

# నేడు జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## - ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వాహనాలపై వచ్చే వారు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకొని రావాలి

## - " మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నంబర్ 1100 " ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్.వి.వినోద్ కుమార్

**బాపట్ల : మే 10 ( నేషనలిస్ట్ వాయిస్ )**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం,పీజీ ఆర్ఎస్ ),రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ' రెవెన్యూ క్లినిక్ ' కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్.వాసుదేవ వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ హాల్ నందు ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు గతంలో పీజీఆర్ఎస్ కు వచ్చిన అర్జీల పరిష్కారంపై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని,అనంతరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు తప్పకుండా హాజరు కావాలన్నారు.అర్జీదారులు అందజేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ పిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్ కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



# కొరివి రామన్నపాలెం సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

## - రహదారి అభివృద్ధి, అంగన్వాడీ భవనం పూర్తికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్తుల డిమాండ్





టి. నర్సాపురం మే 10:(నేషనలిస్ట్ వాయిస్)

ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండల పరిధిలోని కొరివి రామన్నపాలెం గ్రామ ప్రధాన రహదారి అభివృద్ధికి, అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ కేంద్రం నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు మరియు సామాజిక కార్యకర్త కొరివి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గ్రామంలో సుమారు 100 కుటుంబాలు నివసిస్తున్నాయని, అయితే టి.నర్సాపురం - బంధం చర్ల ప్రధాన రహదారి నుండి గ్రామానికి వచ్చే రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికారులు ఇప్పటికే అంచనాలు రూపొందించినప్పటికీ నిధులు విడుదల కాకపోవడంతో పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. అలాగే గ్రామంలో గతంలో ప్రారంభించిన అంగన్వాడీ కేంద్రం నిర్మాణం మధ్యలోనే నిలిచిపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత భవనం లేకపోవడంతో చిన్నారులు, గర్భిణులు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణమే నిధులు విడుదల చేసి, రోడ్డు పనులను, భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొరివి వెంకటేశ్వరరావు, సాయిల వీర్రాజు, కొరివి రాములమ్మ, పి. భద్రమ్మ, జోనుబోయిన వెంకమ్మ, కొరివి చిలకమ్మ, కొరివి సీతమ్మ, బంటు శాంత, కొరివి మంగమ్మ, కొరివి సుజాత, జయమ్మ, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వేగవరంలో ఉపాధి కూలీలకు చల్లని 'మజ్జిగ' పంపిణీ

## - ఎండ తీవ్రత దృష్ట్యా జనసేన ఎంపీటీసీ పోతన శ్రీనివాస్ దాతృత్వం

జంగారెడ్డిగూడెం:మే 10 (నేషనలిస్ట్ వాయిస్)

వేసవి భానుడి భగభగలకు అల్లాడిపోతున్న ఉపాధి హామీ కూలీలకు అండగా నిలిచేందుకు పలువురు దాతలు ముందుకు వస్తున్నారు. జంగారెడ్డిగూడెం మండలం వేగవరం గ్రామంలో ఆదివారం ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు జనసేన ఎంపీటీసీ(2) పోతన శ్రీనివాస్ తన స్వంత ఖర్చులతో మజ్జిగ పంపిణీ చేశారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్ కొప్పుల రామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్ పాల్గొని కూలీలకు మజ్జిగ గ్లాసులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎండలు విపరీతంగా ఉన్నాయని, ఉపాధి పనులకు వచ్చే శ్రామికులు దాహార్తితో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. వేసవి తాపం నుండి కూలీలకు ఉపశమనం కలిగించేందుకు తన వంతు చిన్న సాయంగా దీనిని భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. అత్యంత ఎండల్లో శ్రమించే తమపై చొరవ చూపి, మజ్జిగ పంపిణీ చేసిన ఎంపీటీసీకి ఉపాధి కూలీలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు, కూలీలు పాల్గొన్నారు.



# ఘనంగా మాతృ దినోత్సవ వేడుకలు..

దేవరకద్ర: మే 10 (నేషనలిస్ట్ వాయిస్)

దేవరకద్ర మండల కేంద్రంలో ఆదివారం మాతృ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.పొత్తిళ్లలో పురిటి నొప్పులను భరిస్తూ,యముని గుమ్మం ఎదుట నిలబడి ప్రాణాలతో పోరాడుతూ,ఈ సృష్టికి ప్రతి సృష్టిని ప్రసాదించే మహోన్నత మాతృమూర్తులకుహృదయపూర్వక వందనాలుడతన కడుపులో తొమ్మిది నెలలు మోసి,ప్రేమను పాలుగా పంచి,త్యాగాన్ని జీవితంగా మార్చి,మన భవిష్యత్తుకు వెలుగునిచ్చే అమ్మ అనేదిదేవుడు మనకు ఇచ్చిన గొప్ప వరం.అమ్మ ప్రేమకు అర్థం లేదుడఅమ్మ త్యాగానికి కొలమానం లేదుడఅమ్మ స్థానానికి ప్రత్యామ్నాయం లేదుడ సర్వ మాతృమూర్తులకుహృదయపూర్వక మాతృ దినోత్సవ శుభాకాంక్షలు. అమ్మల ందరికీ ఆరోగ్యం, ఆనందం, ఆయురారోగ్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.



# తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ కు అభినందనలు తెలిపిన నవతరం పార్టీ జిల్లా అధ్యక్షులు

బాపట్ల : మే 10 (నేషనలిస్ట్ వాయిస్)



ఆదివారం తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తమిళ సూపర్ స్టార్,టీవికె అధినేత సీ.జోసఫ్ విజయ్ కు నవతరం పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు ఎస్.కె.కరీం అభినందనలు తెలిపారు.1967 తరువాత రాష్ట్ర చరిత్రలో ఒక కొత్త పార్టీని స్థాపించి అధికారంలోకి రావటం ఇదే తొలిసారని,ఆయన ప్రవేశ పెట్టే పథకాలు తమిళనాడు ప్రజలకు సంతోషాన్ని ఇస్తాయని,నేటి నుండి తమిళనాడులో విజయ్ శకం మొదలైనదని తెలిపారు.పేదరికం,ఆకలి బాధలు తెలిసిన విజయ్ యువ నాయకుడని,అందరివాడని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# బియ్యం,నిత్యావసర సరుకులు అందజేత

బాపట్ల : మే 10 (నేషనలిస్ట్ వాయిస్)

పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం ముప్పరాజుపాలెం గ్రామానికి చెందిన నాగులూరి ఐశ్వర్య భర్త మూడు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది.దాని వల్ల తన కుటుంబానికి ఆర్థికంగా ఇబ్బందిగా ఉందని బాపట్ల జిల్లా వేటపాలెంకు చెందిన కృతి ఫౌండేషన్ ను సహాయం అడగగా,వారికి ఒక నెలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసర సరుకులను ఫౌండేషన్ సభ్యుల సహకారంతో ఆదివారం కృతి ఫౌండేషన్ తాళ్లూరు కో - ఆర్డినేటర్ నందూరి సైదులు మరియు ముండ్లమూరు కో - ఆర్డినేటర్ దేవిడ్ అందజేశారు.



# చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ జన్మదిన వేడుకలు

జంగారెడ్డిగూడెం మే 10(నేషనలిస్ట్ వాయిస్)

జంగారెడ్డిగూడెం మండలంశ్రీనివాసపురంలో గ్రామంలో చింతలపూడి శాసనసభ్యులు సొంగ రాసిన కుమార్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు , జెడ్పిటిసి పొల్నాటి బాబ్జి పాల్గొని కూలీలు వృద్ధులు మధ్య కేక్ కట్ చేసి ఎమ్మెల్యే కి శుభాకాంక్షలు తెలియజేశారు.సాయి దుర్గ హాస్పిటల్ వారి సౌజన్యంతో వారికి మజ్జిగ వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు ఎలికే ప్రసాద్ తాళ్లూరి వెంకటేశ్వరరావు, రాగాని రామకృష్ణ తడికల దావీదు, ఎలికే తాతారావు, పొల్నాటి నాని, తన్నీరు రామకృష్ణ, యడ్లపల్లి అట్లయ్య, శీలం కృష్ణంరాజు, రాజనాల గోపి, హాస్పిటల్ యాజమాన్యం తూటికుంట రాము, సాయి తదితరులు పాల్గొన్నారు.





# రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

దేవరకద్ర :మే 10 (నేషనలిస్ట్ వాయిస్)

మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం స్థానిక శ్రీనివాస గార్డెన్లో పట్టణ బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అధ్యక్షులు బాలరాజ్ చిన్నాయన రిటైర్డ్ టెలిఫోన్ డిపార్ట్మెంట్ ఎంప్లాయ్ సుధాకర్ కుమారుడి రిసెప్షన్ వేడుకల్లో స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. ఈ వేడుకలో కుటుంబ సభ్యులందరూ కూడా పాల్గొన్నారు. అలాగే బారాస నాయకులు కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.



# మోడీ సభకు బయలుదేరిన బిజెపి నాయకులు

దేవరకద్ర: మే 10 (నేషనలిస్ట్ వాయిస్)

హైదరాబాదులోని ఆదివారం పెరేడ్ గ్రౌండ్లో జన ఆగ్రహ సభకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు దేవరకద్ర మండలంలోని వివిధ గ్రామాలలో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆర్టీసీ బస్సులో హైదరాబాదుకు బయలుదేరి వెళ్లారు. మోడీ సభను చూసినందుకు వాడ వాడల నుంచి బిజెపి నాయకులు, మహిళలు కార్యకర్తలు భారీ ఎత్తున జన సమీకరణతో హైదరాబాద్ కు బయలుదేరి వెళ్లారు. దేవరకద్ర మండలంలోని పార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు యువ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# లాడ్జీలు,హోటళ్ల నిర్వాహకులు పోలీస్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి:

**-గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి హెచ్చరిక**

**-అనుమానితుల సమాచారం వెంటనే పోలీసులకు అందించాలి**

**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**-గోదావరిఖని వన్‌టౌన్ పరిధిలోని లాడ్జీలు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు**

**గోదావరిఖని మే 10 నేషనలిస్ట్ వాయిస్**

రామగుండంఞ పోలీస్ కమిషనరేట్,పెద్దపల్లి జోన్,గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాడ్జీలు, హోటళ్లలో ఈరోజు గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి,ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక లాడ్జీలు,హోటళ్ల యజమానులు మరియు మేనేజర్లకు ఇన్స్పెక్టర్ పలు కీలక సూచనలు జారీ చేశారు.

లాడ్జీలు,హోటళ్లలో బసకు వచ్చే ప్రతి వ్యక్తి పూర్తి వివరాలు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, ముఖ్యంగా ఆధార్ కార్డు పరిశీలించాలని ఆదేశించారు.గది బుక్ చేసుకునే వ్యక్తుల పూర్తి చిరునామా, ఫోన్ నంబర్,గుర్తింపు వివరాలు నమోదు చేయాలని సూచించారు.అలాగే సీసీ కెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. అదేవిధంగా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యక్తులు గాని, పాత నేరస్తులుగా అనుమానం కలిగే వ్యక్తులు గాని ఉన్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కొంతమంది తప్పుడు సెల్‌ఫోన్ నంబర్లు ఇస్తున్నట్లు సమాచారం ఉందని, అందువల్ల ఫోన్ నంబర్లను కూడా ఒకసారి ధృవీకరించుకోవాలని తెలిపారు.లాడ్జీలు, హోటళ్లలో మద్యం సేవించడం లేదా బయట నుంచి తీసుకువచ్చి మద్యం సేవించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.అలాగే కొంతమంది బయట వ్యక్తులు వచ్చి పేకాట ఆడుతున్నారనే సమాచారం ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ అలాంటి కార్యకలాపాలకు అనుమతి ఇవ్వకూడదని హెచ్చరించారు. ఒకవేళ నిబంధనలు




ఉల్లంఘించినట్లు గుర్తిస్తే లాడ్జి మేనేజర్లు, యజమానులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు ముఖ్యంగా మైనర్ బాలికలు, మహిళలు లేదా యువతులు లాడ్జీలు, హోటళ్లకు వచ్చినప్పుడు వారి పూర్తి వివరాలు తెలుసుకోవాలని, వారు ఏ ఉద్దేశంతో వచ్చారో నిర్ధారించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, బంధువులు లేదా కుటుంబ సభ్యులతో వచ్చారా లేదా అన్నది తప్పనిసరిగా పరిశీలించాలని పేర్కొన్నారు.ఒకవేళ మైనర్ బాలికలు ఒంటరిగా వచ్చినట్లు అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

పోలీసుల ఆదేశాలు, సూచనలు ప్రతి లాడ్జి, హోటల్ యజమాని తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ హెచ్చరించారు.

# కార్పొరేట్ జట్లతో జరిగిన టోర్నమెంట్ విజయవంతం

**( సదాశివపేట టౌన్ రిపోర్టర్ నేషనలిస్ట్ వాయిస్ మే 10 )**

గ్రామీణ స్థాయి టోర్నమెంట్ అనంతరం, కార్పొరేట్ జట్ల కోసం ప్రత్యేకంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించబడింది. కార్పొరేట్ జట్లతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లతో ఈ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది.ఈ కార్పొరేట్ టోర్నమెంట్‌లో పలు ప్రముఖ సంస్థలకు చెందిన జట్లు పాల్గొని ఉత్సాహంగా పోటీపడ్డాయి. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఆక్సిజంట ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ జట్టు విజేతగా నిలిచి విన్నర్ ట్రోఫీని అందుకుంది. అలాగే గ్లాండ్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ జట్టు రన్నరప్‌గా నిలిచి రన్నర్ ట్రోఫీని సొంతం చేసుకుంది.ఈ సందర్భంగా వెల్నెస్ హాస్పిటల్స్ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ శ్రీ గౌతమ్ గారు విజేత జట్టుకు విన్నర్ కప్‌ను అందజేశారు. అలాగే మార్కెటింగ్ జనరల్ మేనేజర్ శ్రీ గఫ్ఫార్ గారు రన్నరప్ జట్టుకు రన్నర్ కప్‌ను అందజేశారు. టోర్నమెంట్ మొత్తం క్రీడాస్ఫూర్తితో, ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. పాల్గొన్న అన్ని జట్లు అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించగా, ప్రేక్షకులు మ్యాచ్‌లను ఆసక్తిగా వీక్షించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అన్ని గ్రామీణ మరియు కార్పొరేట్ జట్లకు, నిర్వాహకులకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ వెల్నెస్ హాస్పిటల్స్ యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.




# ఆర్.ఎఫ్.సి.ఎల్ లోని శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం ఒత్తిడి వల్లే ప్రమాదంలో ఓ టీచర్ మృతి.

**-మృతి చెందిన టీచర్ కుటుంబానికి యాజమాన్యం నష్టపరిహారం చెల్లించాలి.**

**-టీచర్లందరికి బస్ సౌకర్యం కల్పించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి**

**-పాఠశాల యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని**

**-జిల్లా కలెక్టర్ ని కోరిన వెంటనే స్పందించి నోటీసులు జారి చేసారు.**

**-మద్దెల దినేష్, ఎం ఎ గౌస్ లు.**

**గోదావరిఖని మే 10 నేషనలిస్ట్ వాయిస్**

రామగుండం పెర్టిలైజర్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రాంతంలోని శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం అమానుష విధానాలతో, కఠినమైన నిర్ణయాలతో సిబ్బందిని ఇబ్బంది పెడుతున్నారని, ఏఐటియుసి కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ నాయకులు ఎం.ఏ. గౌస్ ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ లు ఆరోపించారు. పాఠశాల యాజమాన్యం ఒత్తిడి చేయడం వల్ల ఇటీవల ఓ అమాయక మహిళా టీచర్ ప్రాణం ప్రమాదం జరిగి మరణించడం జరిగిందని, ఇది కేవలం పాఠశాల యాజమాన్యం వాళ్ళ ఒత్తిడి వల్లే మృతి చెందిదన్నారు. శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం కనీసం టీచర్లకు బస్సు సౌకర్యం కల్పించకుండా, విద్యార్థుల కంటే 20 నిమిషాల ముందు బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా ఉండాలని హుకుం జారీ చేయడం వల్లనే లేట్ అయితే జీతం కోతలు విధించడం వంటి చర్యల పట్ల సిబ్బంది తీవ్ర మానసిక వేధింపులకు దారితీస్తున్నాయని వారు ఆరోపించారు. అలాగే కొత్త అడ్మిషన్ల పేరుతో టీచర్లపై లక్ష్యాలు పెట్టి ఒత్తిడి చేయడం, ఎర్రటి ఎండలలో సిబ్బందిని ముఖ్యంగా మహిళలని కూడా చూడకుండా అడ్మిషన్స్ అని వారి ఆరోగ్యాలు, ప్రాణాలు సైతం లెక్క చేయకుండా తిప్పుతున్న యాజమాన్యం తీరుపై వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఒకరిద్దరు సిబ్బంది ప్రశ్నిస్తే ఇష్టం అయితే ఉండండి లేకపోతే వెళ్లిపోండి అంటూ భయాం దోళనలకు గురిచేస్తూ, బెది రింపులకు పాల్పడుతున్నారని , యాజమాన్యం నిరంకుశ వైఖరే దీనికి నిదర్శనమని వారు ఆరోపించారు. చదువుకు దగ్గ సరైన ఉద్యోగాలు యువతకు దొరకక ఎదో ఒక ఉద్యోగం చేసి కుటుంబాన్ని చూసుకోవాలని ప్రైవేట్ టీచర్ ఉద్యోగంలో చేరి రోజు భయపడుతూ పనిచేస్తున్న టీచర్ల పరిస్థితి దారుణంగా ఉందని, ఎదురు తిరిగి ప్రశ్నిస్తే ఉన్న ఉద్యోగం కోల్పోతామనే భయంతో మానసికంగా, శారీరకంగా టీచర్లు బాధపడుతున్న పరిస్థితి ఏర్పడిందని వారు పేర్కొన్నారు. స్కూల్ కు వెళ్లే మార్గాలు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయని. రెండు వైపులా రైల్వే లైన్లు ఉండటం, గేట్లు పడితే నిలిచిపోవడం, సరైన రహదారి లేకపోవడం వల్ల వరుసగా ప్రమాదాలు జరుగుతున్నాయని, ఐనప్పటికీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తోందని, హైదరాబాద్ ప్రమాణాలతో ఫీజులు వసూలు చేస్తూ, టీచర్లకు మాత్రం 30--40% మాత్రమే జీతాలు ఇవ్వడం, ఎవరైనా ప్రశ్నిస్తే




ఉద్యోగం తీసేస్తామని బెదిరించడం అత్యంత హేయమైన చర్య అని,
ఈ పరిస్థితుల్లో తీవ్ర మానసిక ఒత్తిడితో స్కూల్‌కు హడావుడిగా వెళ్తూ జరిగిన ప్రమాదంలో ఒక టీచర్ ప్రాణం కోల్పోవడం యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల జరిగిన దుర్ఘటన అని వారు పేర్కొన్నారు. టీచర్ మృతి చెందడం పూర్తి బాధ్యత శ్రీ చైతన్య హై స్కూల్ యాజమాన్యానిదేనని ఇట్టి ఘటనపై తక్షణమే జిల్లా కలెక్టర్ గారు డి.ఇ.ఓ, స్థానిక ఎం.ఇ.ఓ గార్లు సమగ్ర విచారణ జరపి యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారిని కోరిన మేరకు, స్పందించి నోటీసులు జారి చేసారని వారు తెలిపారు.

మృతి చెందిన టీచర్ కుటుంబానికి కనీసం పాఠశాల యాజమాన్యం రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. టీచర్లకు వెంటనే బస్సు సౌకర్యం కల్పించి వారికి అన్ని రకాల రక్షణ కల్పించాలన్నారు.బయోమెట్రిక్ టైమింగ్స్ పై ఒత్తిడులు నిలిపివేయాలని, టీచర్లపై టార్గెట్‌లు, మానసిక వేధింపులు మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. యాజమాన్యం టీచర్ల పై బెదిరింపులకు పాల్పడుతూ ఒంటెద్దు పోకడలు పోతే తీవ్ర పరిణామాలు తప్పవని వారు హెచ్చరించారు.మృతి చెందిన టీచర్ కుటుంబానికి న్యాయం చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడ తామని వారు హెచ్చరించారు. యాజ మాన్యం పై విధ్యాధికారులు పారదర్శకంగా విచారణ చేపట్టాలని, పాఠశాలకు అనుకూలంగా ముడుపులకు ఆశపడి తూతు మంత్రంగా కాకుండా సిబ్బందికి న్యాయం జరిగేలా విచారణ చేపట్టాలని వారు విద్యాధికారులను హెచ్చరించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సిపిఎం పార్టీ బృందం

**కేసముద్రం,మే10,నేషనలిస్ట్ వాయిస్**

కేసముద్రం మండలం,కల్వల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సిపిఎం పార్టీ మండల కమిటీ బృందం ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పది రోజుల క్రితం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంబించారు.తేమ శాతం అధికంగా ఉండడంతో ఈనెల 8 నుండి బస్తాలు నింపి కంటాలు ప్రారంభించారు,నిన్న సాయంత్రం అకాల వర్షంతో రైతులు,ఇబ్బంది పడ్డారని, నింపిన బస్తాలు కంటాలు పెట్టి బస్తాలను మిల్లులకు తరలించాలని,తేమపేరుతో ఎలాంటి తరుగు తీయవద్దని, కంటాలు పెట్టిన వారం లోపు రైతులకు డబ్బులు చెల్లించాలని,మద్దతూ ధరతో పాటు 500 బోనస్ త్వరితాగతినా చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న,మండలకమిటీ సభ్యులు మోడెం వెంకటేశ్వర్లు,జల్లే జయరాజ్, నీరుటి జలందర్,సుంకరి వెంకన్న,రైతులు పెద్దరపు అశోక్,ధరవత్ రవి,ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి,ఎం.వెంకట్ రెడ్డి,సపవట్ సజ్జన్,ధరవత్ హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభకు బయలుదేరిన బీజేపీ శ్రేణులు

**చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య**

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ చిన్నంబావి మే 10**

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న బహిరంగ సభకు హాజరుకావడానికి చిన్నంబావి మండలానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా బయలుదేరారు. మూడు ప్రత్యేక బస్సులలో ఉత్సాహంగా తరలివెళ్లిన బీజేపీ శ్రేణులు పార్టీ జెండాలతో నినాదాలు చేస్తూ సభ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా బీజేపీ నాయకులు జగ్గారి శ్రీధర్ రెడ్డి, చిన్నంబావి మండల బీజేపీ అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, మండల ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ గణేష్ రెడ్డి వెంకటస్వామి భాస్కర్ శెట్టి భగవాన్ శేఖర్ శివుడు తదితర నాయకులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి కార్యకర్తలు తరలివచ్చి సభ పట్ల తమ ఉత్సాహాన్ని చాటిచెప్పారు. ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని నాయకులు పేర్కొన్నారు. సభ ద్వారా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో మరింత అవగాహన పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# తల్లి దీవెనలతోనే ఉపాధ్యాయులుగా స్థిరపడ్డాం

**జమ్మికుంట, మే 10, నేషనలిస్ట్ వాయిస్ :**

ప్రపంచవ్యాప్తంగా మే నెల రెండవ ఆదివారం అంటేనే తల్లి ప్రేమకు ప్రతిరూపంగా నిలిచే రోజు మాతృ దినోత్సవం. తల్లి ప్రేమను గుర్తు చేసుకుంటూ జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలకు చెందిన మహిళా ఉపాధ్యాయినిలు తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పరాకాష్టానికి ప్రతి రూపమే తల్లి. నిస్వార్థ ప్రేమ, త్యాగాలకు ప్రతిరూపమే తల్లి అని గుర్తు చేశారు.తల్లి అంటేనే దైవానికి, ధైర్యానికి చిహ్నంగా భావించారు. కుటుంబాన్ని నడుపుకుంటూ కష్ట సమయాలలో బిడ్డలకు అండగా నిలబడడం, బాధ్యతలను తల్లి ఎంతో ప్రేమతో నిర్వర్తిస్తుందని గుర్తు చేసుకున్నారు. తల్లిని సంతోష పెట్టేందుకు మన భావాలను ఆమెతో పంచుకునేందుకు మంచి అవకాశంగా భావించారు. తల్లీ, బిడ్డల మధ్య సంభాషణ, సంబంధం పరిశోధనలకి ఓ హాట్ టాపిక్ గా మారింది. ప్రాంతానికి, భాషకి అతీతంగా ప్రపంచంలోని ప్రతి తల్లి తన బిడ్డని లాలిస్తూ ప్రయోజకులుగా మారుస్తుందని తెలిపారు. మేము మా జీవితంలో స్థిరపడడానికి మా తల్లి ప్రధాన కారణమని, తల్లి యొక్క ప్రేమ, అభిమానం వెలకట్టలేనిదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు యేసుమని, వనజ, స్రవంతి, జ్యోతి, శైలజ, పద్మ, ప్రేమలత, త్రివేణి, లక్ష్మి,తిరుమల, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



# కింగర్ల మల్లన్న సంఘం సింగరేణిలో పార్టీలకు అతీతంగా ఎదగాలి.

**సంస్థ అభివృద్ధికి కార్మికుల సంక్షేమానికి పాటుపడాలి**

**కేంద్ర ప్రభుత్వ రూరల్ డెవలప్మెంట్ జాయింట్ సెక్రెటరీ సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి**

**గోదావరిఖని మే 10 నేషనలిస్ట్ వాయిస్**

కేంద్ర ప్రభుత్వ రూరల్ డెవలప్ మెంట్ జాయింట్ సెక్రటరీ,సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ఈరోజు టి జి బి కే ఎస్ వ్యవస్థాపక కన్వీనర్ కేంగర్ల మల్లన్న ని వారి ఇంటి వద్దకు వచ్చి మర్యాదపూర్వకంగా కలిసారు. వారి ఇంటికి వచ్చిన నరహరి ని సాదరంగా ఆహ్వానించి ఆత్మీయ సన్మానం చేసిన కేంగర్ల మల్లన్న . ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలలో బిసి కులాల పాత్ర గురించి , సింగరేణిలో బిసికులాల ప్రాతినిధ్యం గురించి చర్చించిన నరహరి సింగరేణిలో టి జి బి కే ఎస్ ను ఏర్పాటు చేసినందుకు వారు మనస్ఫూర్తిగా అభినందిస్తూ మల్లన్న ని సన్మానించారు. సంఘం సింగరేణిలో పార్టీలకు అతీతంగా ఎదుగుతూ సంస్థ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి పాటుపడాలని వారు కోరుతున్నారు. ఈ సందర్భంగా నరహరి ని సింగరేణి దీజ సంఘము నాయకులు చిలుక శ్రీనివాస్, దీటి చంద్రమౌళి గార్లు ఘనంగా సన్మానించారు. బి ఆర్ ఎస్నాయకులు కోట రవి దంపతులు నరహరి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు దొడ్ల సతీష్, పైండ్ల మహేందర్, కాసిపేట రవి, నరసింహస్వామి తదితరులు నరహరి గారిని సన్మానించారు.



# కర్నాల్ పల్లి లో ధాన్యం రాశులను పరిశీలించిన హరీష్ రావు

**చేగుంట 10 ( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ )**



చేగుంట మండలం కర్నాల్ పల్లి లో ఆరబోసిన ధాన్యాన్ని మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, పద్మా దేవేందర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ధాన్యం కొనుగోలు చేయడం చేతకావడంలేదని విమర్శించారు, అకాల వర్షాల ముప్పు ఉన్నందున తక్షణమే తూకం వేసి రవాణా వేగవంతం చేయాలని రైతులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు

# పరిగి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులుగా మిట్టకోడూరు సర్పంచ్ పోనేమోని మాణిక్యం శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

**పరిగి (నేషనలిస్ట్ వాయిస్, ప్రతినిధి) మే 06**

పరిగి మండల సర్పంచుల సంఘం నూతన అధ్యక్షులుగా పొనేమోని మాణిక్యంను మండల బీఆర్ఎస్ సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు మాణిక్యంను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తన పైన నమ్మకంతో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా నియమించినందుకు మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, మండల సర్పంచులకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియాజేశారు. తానకు ఇచ్చిన గుర్తింపును పదవిగా భావించకుండా బాధ్యతగా స్వీకరించి సర్పంచుల హక్కులు, డిమాండ్లు, సమస్యల పరిష్కారం కోసం నిజాయితీగా ధైర్యంగా పోరాటం చేస్తానని తెలిపారు. రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తూ అందరికీ అందుబాటులో ఉంటానని తెలియజేశారు. తనకు సహకరించిన మండల బీఆర్ఎస్ నాయకులు, పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలియాజేశారు.



# రవాణా సౌకర్యం కోసం రాష్ట్ర మంత్రిని కల్సిన కాంగ్రెస్ నాయకులు

**చేగుంట మే 10( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ )**

చేగుంట మండలం లోని చందాయిపేట్, ఇబ్రహీంపూర్, పొలంపల్లి, అన్నంతసాగర్ పొలంపల్లి మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం రోజు హైదరాబాద్ లో మంత్రి నివాసంలో రాష్ట్ర మంత్రివర్యులు, రాష్ట్ర రవాణా శాఖ ,, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి తమ గ్రామం నుండి చేగుంటకు, తూప్రాన్ కు వెళ్లే విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం కల్పించాలని, అలాగే పొలంపల్లి గ్రామం లో బస్టాండ్ నిర్మించాలని మంత్రివర్యులకు తెలపగా వెంటనే సానుకూలంగా స్పందించి త్వరలోనే మీ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మసాయిపేట్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ ముజామిల్, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, ఇబ్రహీంపూర్ ఉపసర్పంచ్ చౌదరి శ్రీనివాస్,పొలంపల్లి గ్రామ అధ్యక్షులు కర్రే స్వామి, వెంకటేశం పాల్గొన్నారు.





# స్పోర్ట్స్ స్కూల్ కు ఎంపికైన విద్యార్థి ఆర్. రిషికేశ్... పలువురి అభినందనలు

**పరిగి (నేషనలిస్ట్ వాయిస్, ప్రతినిధి) మే 08**

ఓ విద్యార్థి తన కుటుంబ సభ్యుల ఆశీస్సులు తన తల్లిదండ్రులు, తన బాబాయ్ ప్రోత్సాహంతో క్రీడలపై చిన్నప్పటి నుండి ఆసక్తి పెంచుకున్నాడు. ఇటీవల వికారాబాద్ జిల్లా నుంచి స్పోర్ట్స్ స్కూల్ కు ఎంపిక అయ్యి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. స్పోర్ట్స్ స్కూల్ కు ఆ విద్యార్థి ఎంపిక కావడం పట్ల ఆ విద్యార్థికి పలువురు అభినందనలు, శు భాకాంక్షలు తెలియజేశారు. వివరాలలోకి వెళ్లితే పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు బీసీ కాలనీకి చెందిన ఆర్. ప్రవీణ్ కుమార్ కుమారుడు ఆర్. రిషికేష్ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఇటీవల జరిగిన తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ నాలుగో తరగతిలో ప్రవేశానికి ఎంపిక అయ్యాడు. తన బాబాయ్ ఆర్. సంతోష్ పట్టు విడకుండా ఆ విద్యార్థికి క్రీడాల పై అవగాహన కల్పించడంతో పాటుగా క్రీడలపై మక్కువ పెంచి క్రీడల పై శిక్షణ ఇప్పించాడు. తల్లిదండ్రుల సహకారం బాబాయ్ కృషితో ఆ విద్యార్థి స్పోర్ట్స్ స్కూల్ కు ఎంపిక కావడం హర్షనీయమని పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు .




# చేగుంటలో ఉచిత శిక్షణ శిబిరం

**చేగుంట మే 10( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్)**

చేగుంట మండల కేంద్రంలో వేసవి ఉచిత ఫెన్సింగ్ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు కోచ్ కర్ణం గణేష్ రవికుమార్ తెలిపారు, 6 నుంచి 14 సంవత్సరాల బాలికలకు మే 2 నుంచి జూన్ 7 వరకు ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు, శిబిరంలో 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు



# మోడీ సభకు భారీగా తరలిన పరిగి మున్సిపల్ బీజేపీ నాయకులు

**పరిగి (నేషనలిస్ట్ వాయిస్, ప్రతినిధి) మే 10**

హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభకు పరిగి మున్సిపాలిటీ నుండి బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.




# నూతన వధూవరులను ఆశీర్వదించిన సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి

**చేగుంట మే 10( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ )**

చేగుంట మండల కేంద్రం లో గోల్డెన్ ఫంక్షన్ హాల్లో బేగంపేట్ గ్రామానికి చెందిన మనక సుదర్శనం, కుమారుని వివాహ వేడుకల్లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి,ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య యాదవ్, చేగుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ , ఉపాధ్యక్షుడు మాసాయిపేట శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ కోండి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ ముజామిల్, ఇబ్రహీంపూర్ ఉప సర్పంచ్ చౌదరి శ్రీనివాస్, రాయపోల్ మండలాధ్యక్షుడు సుధాకర్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కైకొండాయిగూడెం యువనేత 'జగదీష్' సేవా పథంలో యువ కిరణం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 10**

ఖమ్మం (కైకొండాయిగూడెం): రాజకీయాలంటే కేవలం పదవులు కావు, అది ప్రజలకు సేవ చేసే ఒక అద్భుతమైన వేదిక అని నిరూపిస్తున్నారు. యువనేత జగదీష్. తన మాటతో, చేతతో కైకొండాయిగూడెం ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న జగదీష్, తన పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు దూరంగా, అర్థవంతమైన సేవా కార్యక్రమాలతో నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. పేదల పెన్నిధిగా.. పుట్టినరోజు వేడుకలుసాధారణంగా పుట్టినరోజు అంటే వేల రూపాయలు ఖర్చు చేసి విందులు, వినోదాలు చేసుకోవడం పరిపాటి. కానీ జగదీష్ మాత్రం తన పుట్టినరోజున పేదలకు అండగా నిలవడమే అసలైన పండుగని భావించారు. అన్నదాన కార్యక్రమాలు: నిరుపేదలకు, అభాగ్యులకు స్వయంగా అన్నదానం చేసి వారి ఆకలి తీర్చారు. ఆర్థిక సహాయం: ఆపదలో ఉన్న పేద కుటుంబాలను గుర్తించి, వారికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆధ్యాత్మిక చింతన – సాంస్కృతిక వారధికైకొండాయిగూడెంలో జరిగే ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రమంలో జగదీష్ పేరు వినిపిస్తుంది. కేవలం భక్తుడిగా మాత్రమే కాకుండా, ఒక బాధ్యతాయుతమైన కార్యకర్తగా ఆయన ముందుంటున్నారు. గ్రామంలో జరిగే ఉత్సవాలకు, ఆలయ అభివృద్ధి పనులకు తన వంతుగా భారీ విరాళాలు అందజేస్తున్నారు. భజన కార్యక్రమాలు, పండుగ వేడుకల్లో యువతను ఏకం చేస్తూ, మన సంస్కృతిని కాపాడడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటంయువతరం రాజకీయాల్లోకి వస్తే మార్పు ఎలా ఉంటుందో జగదీష్‌ను చూస్తే అర్థమవుతుంది. గ్రామంలోని డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాలు, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు. "నా ప్రాంత ప్రజల చిరునవ్వే నాకు అసలైన బహుమతి. పదవులు ఉన్నా లేకపోయినా, కైకొండాయిగూడెం అభివృద్ధి కోసం, పేదల సంక్షేమం కోసం నా వంతు కృషి ఎప్పటికీ కొనసాగుతుంది."జగదీష్ ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటూ, ఆధ్యాత్మికతను గౌరవిస్తూ, ప్రజా సమస్యలపై గొంతుకగా నిలుస్తున్న జగదీష్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కైకొండాయిగూడెం ప్రజలు కోరుకుంటున్నారు. నిరంతరం ప్రజా సేవలో దూసుకుపోతున్న ఈ యువనేతకు భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆశిద్దాం.

# ఘనంగా గ్రామదేవతల పండగ!! హాజరై పూజలు చేసిన మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే మేఘారెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

గ్రామదేవతల పండుగలు గ్రామస్తుల మధ్యన ఐక్యతను పెంపొందిస్తాయని ఈ పండగలు గ్రామస్తుల ఐక్యతను చెబుతాయని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు ఆదివారం వనపర్తి జిల్లా గ్రంధాలయాల అధ్యక్షులు గోవర్ధన్ సాగర్ ఆహ్వానం మేరకు పాన్గల్ మండలం మందాపురం గ్రామంలో నిర్వహించిన నాభి శిల పున ప్రతిష్ట కార్యక్రమానికి వారు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీల కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బండలాగుడు పోటీలకు ఒక ప్రత్యేకత ఉంటుందని ఈ పోటీల్లో పోటీపడే వృషభరాజాలను ప్రత్యేక శ్రద్ధతో పెంచుతారని వృషభరాజాలపై మక్కువ ఉన్న రైతులు మాత్రమే ఇలాంటి పోటీలలో పాల్గొంటారని వారు పేర్కొన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు మహిళలు యువకులు గ్రామ పెద్దలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# బీసీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలతో నిరసన...!

**హుస్నాబాద్, నేషనలిస్ట్ వాయిస్**

ప్రధానమంత్రి తెలంగాణ పర్యటన సందర్భంగా బీసీల సమస్యలపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ హుస్నాబాద్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన ధర్నా నిర్వహించారు. మూడవసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా తెలంగాణకు వస్తున్న సందర్భంగా బీసీలకు న్యాయం చేయాలని, తమ హక్కులను పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకులు కోరారు. ఈ సందర్భంగా బీసీలకు సంబంధించిన పది ప్రధాన డిమాండ్లను వెల్లడించారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి. తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చి అమలు చేయాలన్నారు. జనగణనలో కులగణన చేపట్టాలి. బీసీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి. బీసీ రక్షణ చట్టం తీసుకురావాలి. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను పునఃసమీక్షించాలి. మండల్ కమిషన్ సిఫార్సులను పూర్తిగా అమలు చేయాలి. ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించి, క్రిమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలి. ఉన్నత న్యాయస్థానాల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కన్వీనర్ మేకల వీరన్న యాదవ్, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి వెంకటరమణ, మహమ్మద్ హాసన్, వెన్న రాజు, కౌన్సిలర్లు పూదరి వరప్రసాద్, కేశవేణి రమేష్, బోలిశెట్టి రాజు, గోపగాని శోభన్ బాబు, జేఏసీ నాయకులు ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, నాంపల్లి సమ్మయ్య, మెతుకు కొమురయ్య, చింతల రాంచంద్రం, బీఆర్ఎస్ నాయకులు బూర వెంకన్న, కాంగ్రెస్ నాయకులు పూదరి శ్రీనివాస్ గౌడ్, గట్టు రాములు గౌడ్, గట్టు శ్రీనివాస్, పూదరి శ్రీధర్, గాజుల భగవాన్ నేత, చెన్నబోయిన విద్యాసాగర్, కొండ సత్యనారాయణ, కోమటి నారాయణ, మహమ్మద్ ఇంతియాజ్, దుబాల శ్రీను, పశ్చిమట్ల వెంకటేష్, రాజ్ కుమార్, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కోఆప్షన్ సభ్యులకు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

## - బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి: చందుపట్ల జనార్ధన్

**హుజురాబాద్ 10 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

హుజురాబాద్ మున్సిపల్ కౌన్సిల్ కోఆప్షన్ సభ్యులుగా నూతనంగా నియమితులైన సభ్యులను బీసీ జేఏసీ హుజురాబాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కార్యాలయంలో బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షుడు సందేల వెంకన్నల నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కోఆప్షన్ సభ్యులుగా ఎంపికైన గొట్టే జమదగ్ని, ఆలేటి సుశీల, ఎండీ అలీమ్ ఫరీదా బేగం మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పుల్లా రాధా, శాలువాలు, పూలమాలలతో జేఏసీ నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ.. నూతన కోఆప్షన్ సభ్యులు హుజురాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి వన్నె తెచ్చేలా పనిచేయాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రత్యేక చొరవ చూపి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ప్రజాప్రతినిధులకు దీటుగా పేద వర్గాలకు అండగా నిలుస్తూ, ప్రజల ఆదరాభిమానాలను పొందాలని సూచించారు. నిరంతరం ప్రజా సమస్యల పక్షాన నిలబడి హుజురాబాద్ మున్సిపాలిటీ కీర్తిని చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఏం.సి. డైరెక్టర్ బండారి సదానందం, జేఏసీ నాయకులు సాగర్, వీరస్వామి, హరికిషన్, దాసరి మల్లేశం, మనోజ్, ఎండి ఆశు, బుచ్చిరాజం, అమరేందర్, సురేష్ బాబు, పంజాల వెంకటేశ్వర్లు, దిల్ టైలర్ శ్రీనివాస్, క్రాంతి, నరసింహాచారి, సమ్మయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దళిత కుటుంబ భూమిపై భూ దందా..? ఘనపూర్‌లో రోడ్డెక్కిన బాధితులు

-గ్రామపంచాయితీ ఎదుట టెంట్ వేసుకుని నిరాహార దీక్ష

-"మా భూమి మాకు ఇచ్చే వరకు ఇక్కడి నుంచి కదలం" అంటూ కుటుంబం నిరసన

-30 ఏళ్లుగా సాగు చేస్తున్న భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారంటూ ఆరోపణలు

-రెవెన్యూ అధికారుల తీరుపై మండిపాటు..

-స్పందన లేక రోడ్డుపై పోరాటం

**ఘనపూర్, తూప్రాన్, మే 10. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

ఘనపూర్ గ్రామంలో దళిత కుటుంబానికి చెందిన వ్యవసాయ భూమిపై అక్రమ రిజిస్ట్రేషన్ జరిగిందని ఆరోపిస్తూ బాధిత కుటుంబం గ్రామపంచాయితీ కార్యాలయం ఎదుట టెంట్ వేసుకుని నిరాహార దీక్షకు దిగిన ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. "అధికారులు వచ్చి మా పేర మ్యూటేషన్ చేసి న్యాయం చేసే వరకు రోడ్డు పైనే పోరాటం చేస్తాం" అంటూ బాధిత కుటుంబం స్పష్టం చేసింది. తాతల కాలం నుంచి అనువంశికంగా వస్తున్న భూమిని గత 30 ఏళ్లుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమపై ఇప్పుడు భూదందా ముఠా కన్నేసిందని బాధితుడు ఏడేల్లి నర్సింలు ఆరోపించాడు. గ్రామపంచాయితీ ఎదుట ఫ్లెక్సీలు కట్టి, టెంట్ ఏర్పాటు చేసి కుటుంబ సభ్యులతో కలిసి నిరసన చేపట్టడం గ్రామంలో చర్చనీయాంశమైంది. బాధిత కుటుంబ సభ్యులు ఏడేల్లి లక్ష్మీ, సుశీల, లలిత, భాగ్య, సుధాకర్, వినయ్, ఎల్లం, భాస్కర్, విజయ్‌లు దీక్షలో పాల్గొన్నారు. చిన్న పిల్లలతో సహా కుటుంబం మొత్తం రోడ్డుపైకి రావడం స్థానికులను కలచివేసింది.

**బాధితుల కథనం ప్రకారం..** సర్వే నెంబర్ 157లో ఉన్న 2 ఎకరాల 13 గుంటల భూమి 1954-55 నుంచే వారి కుటుంబానికి చెందిన పట్టా భూమి. అనంతరం కుటుంబ పంచోటి ప్రకారం మైసయ్యకు 1 ఎకరం 07 గుంటలు, దుర్గయ్యకు 1 ఎకరం 06 గుంటలు వచ్చాయి. 1995లో 157/ఆ సర్వే నెంబర్ లో మైసయ్య వద్ద నుంచి సాదా బైనామా ద్వారా 1 ఎకరం 07 గుంటల భూమిని కొనుగోలు చేసి అప్పటి నుంచి సాగు చేస్తున్నామని నర్సింలు తెలిపారు. వరి, పత్తి, మొక్క జొన్న, ఆవాలు పండిస్తూ జీవనం సాగిస్తున్నామని చెప్పారు. అయితే కాలక్రమంలో మైసయ్య మరణించడంతో, ఆ భూమిపై కన్నేసిన కొందరు వ్యక్తులు మైసయ్య భార్య సువర్ణ పేర పౌతి చేయించి, అనంతరం అదే గ్రామానికి చెందిన ఆకుల మహేష్ పేర అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. ఇటీవల సర్వే అధికారులు నోటీసు ఇచ్చి పక్క భూమి సర్వే చేస్తున్నామని చెప్పి తమ భూమి వద్దకు రావడంతో అసలు విషయం బయటపడిందని నర్సింలు కుటుంబం తెలిపింది. వెంటనే సర్వేను అడ్డుకొని అధికారులను వెనక్కి పంపించామని చెప్పారు. అనంతరం రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడంతో గ్రామపంచాయితీ ఎదుటే నిరసనకు దిగామని పేర్కొన్నారు. "దళితుల భూములపై భూకబ్జాదారుల కన్ను పడింది.. పేదల భూములను కాగితాల మాయతో దోచుకుంటున్నారు.. అధికారులు చూస్తూ ఊరుకుంటున్నారా..?" అంటూ గ్రామస్తులు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా.. రెవెన్యూ, పోలీస్ అధికారులు వెంటనే స్పందించి భూ రికార్డులు పరిశీలించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.









# లండన్ కిడ్స్ స్కూల్ ప్రారంభోత్సవం

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ మే 10**

భీంగల్ మండలంలో లండన్ కిడ్స్ స్కూల్ ప్రారంభం చేసిన గౌరవనీయులు శ్రీ ముత్యాల సునీల్ రెడ్డి గారు మరియు ఈరవత్రి అనిల్ గారు భీంగల్ మాజీ చైర్మన్ కన్నె సురేందర్ గారు ప్రజెంట్ చైర్మన్ మున్సిపల్ గంగస్వామి గారు భీంగల్ మండల కౌన్సిలర్స్ కాంగ్రెస్ పార్టీ నేతలు అండ్ భీంగల్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి గారికి పార్టీ కార్యకర్తలకు నా మిత్రులకు నా తోటి లండన్ కిడ్స్ స్కూల్ యాజమాన్య హృదయపూర్వక ఆనందం వ్యక్తం చేశారు



# సింగరేణి మెయిన్ హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్

## 80 మంది రోగులకు పరీక్షలు

**కార్డియాలజీ న్యూరో గ్యాస్ట్రో యురాలాజీ నెప్రో తదితర విభాగాల్లో సేవలు**

**భద్రాద్రి కొత్తగూడెం,మే10(నేషనలిస్ట్ వాయిస్):**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ నందు సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించబడింది. కార్డియాలజీ న్యూరాలజీ యురాలజి నేప్రోలజీ గ్యాస్ట్రో ఎంట్రాలజీ శ్రీకర హాస్పిటల్ హైదరాబాద్ నిపుణ వైద్యులు ఈ క్యాంప్‌లో సేవలు అందించారు. సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పదవీ విరమణ చేసిన ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ క్యాంప్‌లో పాల్గొన్నారు. మొత్తం 80 మంది రోగులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. కార్డియాలజీ 28, గ్యాస్ట్రో ఎంట్రాలజీ 10, న్యూరాలజీ 24,యూరాలజీ నేప్రో 18 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంప్‌ను డైరెక్టర్ (పా)గౌతమ్ పొట్రు సలహా, చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ సూచనలతో ఏర్పాటు చేశారు. అడిషనల్ సీఎంవో ఉష పర్యవేక్షణలో ఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లలిత, మెయిన్ హాస్పిటల్ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.



# నాలుగు లేబర్ కోడ్ లు రద్దుకై మరో పోరాటం

**-సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజె రమేష్ -సీఐటీయూ ఆధ్వర్యంలో లేబర్ కోడ్ ల విధి విధానాల పత్రాలు దగ్ధం**

**భద్రాద్రి కొత్తగూడెం, మే10**

**(నేషనలిస్ట్ వాయిస్):**

కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపి మోడీ ప్రభుత్వం గద్దె దిగే వరకు పోరాటం ఆగదని నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజె.రమేష్ పిలుపునిచ్చారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో లేబర్ కోడ్ ల విధివిధానాల ప్రతులను సోమవారం దగ్ధం చేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో ఏజే రమేష్ మాట్లాడుతూ భారతదేశ కార్మిక వర్గంపై నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి హక్కులను హరించే పద్ధతిలో వ్యవహరిస్తున్న బిజెపి విధానాలను కార్మిక వర్గం పసిగట్టి పోరాటాలను ఉధృతం చేయాలని ఆయన అన్నారు. నాలుగు లేబర్ కోడ్ లు అమలు అయితే పనిగంటలు పెరుగుతాయని చాలీచాలని జీతాలు సరిపుచ్చుకోవాలని పారిశ్రామిక సంబంధాల హక్కులను కోల్పోతామని పరిశ్రమలో పనిచేసే కార్మికులందరూ కట్టు బానిసల్లాగా తయారవుతారని అన్ని విధాలుగా నాలుగు లేబర్ కోడ్ లు కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయని ఆయన తెలిపారు. కార్మిక వర్గం గొంతెత్తి నినదించి ఫిబ్రవరి 12 తేదీన దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్న తీరును బట్టి కేంద్ర ప్రభుత్వం తన విధానాన్ని ఇప్పటికైనా మార్చుకోవాలని లేదంటే భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. కార్మికుల పోరాటానికి ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న ఆగ్రహ జ్వాలకు బలి కావద్దని ఆయన అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ఆలోచించ కుండా బలవంతంగా కేంద్రం లో అధికారంలో ఉన్నామని ధీమాతో ఏమీ ఎవరూ చేయలేరని పొగరుబోతు తనంతో పరిపాలన సాగిస్తున్న రాక్షస బిజెపి విధానాలను కార్మిక వర్గం తిప్పి కొట్టాలని ఆయన అన్నారు. కార్మిక శ్రమతోని ఉత్పత్తి చేస్తుంటే సంపద సృష్టికర్తలైన శ్రామిక వర్గాన్ని బానిసల్లాగా చేసి శ్రమ దోపిడీ చేయడానికి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్పొరేట్ కంపెనీలకి అత్యంత విలువైన కార్మిక శ్రమను తాకట్టు పెడితే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. బ్రిటిష్ కాలంలో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసే అధికారం ఉందని విర్రవీగుతున్న బిజెపి మోడీకి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా నేడు సమ్మె చేస్తున్న కార్మిక వర్గం దేశ ప్రజలపై భారాలు మోపుతున్న బిజెపి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకంగా పోరాటం చేస్తుందని కార్మిక కర్షక మైత్రితో మోడీ విధానాలపై ప్రజలందరినీ చైతన్యపరిచి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. భారతదేశ శ్రామిక శక్తిని కార్పోరేట్లకు తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తే బ్రిటిష్ పాలకవర్గానికి పట్టిన గతే బిజెపి ప్రభుత్వానికి పడుతుందని ఆయన అన్నారు. మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మందా నరసింహ రావు, పట్టణ కన్వీనర్ భూక్య రమేష్, జిల్లా కమిటీ సభ్యులు విక్కి బాలరాజు అంబాలదుర్గమ్మ, నందిపాటి రమేష్, రాజారావు, పప్పుల ప్రమోద్, సురం ఐలయ్య, శారద, గణేష్, పాషా తదితరులు పాల్గొన్నారు.




# తూప్రాన్ లో ఈ నెల 11వ తేదీ సోమవారం భక్తిశ్రద్ధలతో శ్రీ హనుమజ్జయంతి మహోత్సవాలు

**తూప్రాన్, మే, 10. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

తూప్రాన్ పట్టణంలోని శ్రీ బాలాంజ నేయ స్వామి దేవాలయంలో శ్రీ హనుమజ్జయంతి వేడుకలను ఈ నెల 11వ తేదీ సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త సోమయాజుల రవీంద్ర శర్మ తెలిపారు. ఆధ్యాత్మిక శోభతో, భక్తి పారవశ్యం తో జరిగే ఈ మహోత్సవాలకు సమస్త భక్తజనులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అష్టోత్తరశత మన్యుసూక్త పారాయణం, పంచామృతాభిషేకం, నాగవల్లీ దళార్చన, సింధూర విలేపనం వంటి విశిష్ట సేవలు భక్తి భావంతో నిర్వహించ నున్నారు. శ్రీ ఆంజనేయ స్వామి వారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగనుండగా, ఆంజ నేయ నామసంకీర్తనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొననుంది. "అసాధ్య సాధక స్వామిన్ అసాధ్యం తవ కిం వద రామదూత కృపాసింధో మత్కార్యం సాధయ ప్రభో" అనే పవిత్ర శ్లోకంతో స్వామివారిని ప్రార్థిస్తూ భక్తులు తమ కోరికలను సమర్పించుకోనున్నారు. కష్టాలను తొలగించి, ధైర్యసాహసాలను ప్రసాదించే వీరాంజనేయ స్వామివారి దర్శనం కోసం పరిసర ప్రాంతాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివచ్చే అవకాశముందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. హనుమజ్జయంతి సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించగా, భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ కూడా నిర్వహించనున్నారు. తూప్రాన్ పట్టణంలో ఈ వేడుకలు భక్తి, ఆధ్యాత్మికత, సాంప్రదాయ వైభవాలకు ప్రతీకగా నిలవనున్నాయి.




# నత్తి మల్లేష్ ఆధ్వర్యంలో మోదీ సభకు భారీగా తరలి వెళ్లిన బిజెపి శ్రేణులు

**కాళ్ళకల్, మే, 10. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కల్లాకల్ గ్రామం నుంచి పెరేడ్ గ్రౌండ్ లో జరిగే భారత ప్రధాని నరేంద్ర మోదీ సభకు భారీగా బీజేపీ శ్రేణులు తరలివెళ్లారు. బీజేపీ రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్ నాయకత్వంలో ఆదివారం సుమారు 20 బస్సుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు సభకు బయలుదేరారు. ఈ సందర్భంగా నత్తి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలకు అపార విశ్వాసం ఉందని, పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీ జైత్రయాత్ర కొనసాగడానికి మోదీ అభివృద్ధి పథకాలు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యూహరచన ప్రధాన కారణమని అన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో కూడా కాషాయ జెండా ఎగరడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరేందర్ చారి, మండల ప్రధాన కార్యదర్శి కరాటే మల్లేష్ ముదిరాజ్, కల్లాకల్ గ్రామ అధ్యక్షుడు కొత్తూరి మల్లేష్ ముదిరాజ్, బీజేవైఎం నాయకులు కుమ్మరి నాగరాజు, ఎర్ర కృష్ణ, నర్సుగారి స్వామి, పరుమ్ నరేష్, చెట్టి శ్రీకాంత్, ఊట్ల నాగరాజు, నారం రాజు, రమేష్, కిరణ్, నత్తి బాలరాజు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజావాణికి అధికారులు హాజరు కావాలి జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం, మే10(నేషనలిస్ట్ వాయిస్):**

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవు తుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.



# ఐ డోంట్ కేర్.. మా దందా మాదే..!

-దోపిడీకి కేరాఫ్... మద్యం సిండికేట్

-అనధికారికంగా బెల్ట్ షాపులు

-సిండికేట్ నుండి ముందు సరఫరా

-పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో నిరంతరం మద్యం అమ్మకాలు

**భద్రాద్రి కొత్తగూడెం,మే10(నేషనలిస్ట్ వాయిస్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో "మద్యం బెల్ట్ షాపులు" విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. ఈ బెల్ట్ షాపులకు కొందరు వైన్ షాపుల నిర్వాకులు సిండికేట్ గా ఏర్పడి మద్యాన్ని దర్జాగా సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్న ఎక్సైజ్ శాఖ ఎక్కడ అంటూ...? పలువురు సూటిగా ప్రశ్నిస్తున్నారు. అనధికార విక్రయ కేంద్రాలుగా తయారైన బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ శాఖ ఏం చేస్తుందని ఎందుకు మౌనంగా ఉంటుందని కొందరు సామాజిక కార్యకర్తలు బహిరంగ ప్రదేశాలలో గుసగుసలాడుకుంటున్నారు. బెల్ట్ షాప్ ల వల్ల డివిజన్ లలో ప్రశాంత వాతావరణం కనుమరుగవుతుందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదాయమే లక్ష్యంగా పలువురు వైన్ షాపుల నిర్వాహకులు సిండికేట్ గా అవతారం ఎత్తి తమ దందాను యదేచ్ఛగా కొనసాగించుకుంటూ వచ్చిన ఆదాయ నోట్లను గల్లా పెట్టెలలో పేరుస్తున్నారు. పేద కుటుంబాలకు శాపంగా మారిన బెల్ట్ షాపులను పూర్తిస్థాయిలో కట్టడి చేయడానికి కొందరు పోరాటానికి సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది.





# భువనేశ్వర్ మ్యాజిక్.. ముంబై ఇండియన్స్ తడబాటు

ఐపీఎల్ 2026లో భాగంగా ఆర్సీబీతో ముంబై ఇండియన్స్ మ్యాచ్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 166 పరుగులు చేసిన ముంబై 4 వికెట్లతో చెలరేగిన బెంగళూరు బౌలర్ భువనేశ్వర్ కుమార్ ముంబై ఇన్నింగ్స్‌లో తిలక్ వర్మ అర్ధ శతకం బెంగళూరు విజయ లక్ష్యం 167 పరుగులు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)తో మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ ఓ మోస్తరు స్కోరుకే పరిమితమైంది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ముంబై, నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 166 పరుగులు చేసింది. బెంగళూరు బౌలర్ భువనేశ్వర్ కుమార్ (4/23) అద్భుత ప్రదర్శనతో ముంబై బ్యాటింగ్‌ను దెబ్బతీశాడు. తిలక్ వర్మ (57) అర్ధ శతకంతో రాణించాడు.టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఆర్సీబీకి బౌలర్లు శుభారంభం ఇచ్చారు. ముఖ్యంగా భువనేశ్వర్ కుమార్ తన పదునైన బౌలింగ్‌తో ముంబై టాపార్డర్‌ను కుప్పకూల్చాడు. ఓపెనర్ రోహిత్ శర్మ (22) దూకుడుగా ఆడినా, భువీ బౌలింగ్‌లోనే ఔటయ్యాడు. ఆ తర్వాతి బంతికే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (0) గోల్డెన్ డక్‌గా వెనుదిరగడంతో ముంబై 28 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.ఈ దశలో క్రీజులోకి వచ్చిన నమన్ ధీర్ (47), తిలక్ వర్మతో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు 82 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ధాటిగా ఆడుతున్న ధీర్‌ను రసిఖ్ సలామ్ దార్ ఔట్ చేయగా, అర్ధ శతకం పూర్తి చేసుకున్న తిలక్ వర్మను కూడా భువనేశ్వర్ పెవిలియన్ చేర్చాడు. దీంతో ముంబై భారీ స్కోరు ఆశలకు గండిపడింది. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్‌కు తోడుగా హేజిల్‌వుడ్, రసిఖ్ సలామ్, షెపర్డ్ తలో వికెట్ పడగొట్టారు.

## ఉర్విల్ పటేల్ సునామీ బాదుడు.. 13 బంతుల్లోనే 50 రన్స్.. ఐపీఎల్ ఫాస్టెస్ట్ ఫిఫ్టీ రికార్డు సమం



13 బంతుల్లో హాఫ్ సెంచరీతో ఉర్విల్ పటేల్ సంచలనం ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన ఫిఫ్టీ రికార్డు సమం సీఎస్కే తరఫున ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ నమోదు తొలి 8 బంతుల్లోనే ఆరు సిక్సర్లు బాదిన తొలి ఐపీఎల్ బ్యాటర్‌గా రికార్డు భావోద్వేగంతో తన ఇన్నింగ్స్‌ను తండ్రికి అంకితమిచ్చిన ఉర్విల్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) టాప్ ఆర్డర్ బ్యాటర్ ఉర్విల్ పటేల్ సంచలనం సృష్టించాడు. లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌లో కేవలం 13 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి, అత్యంత వేగవంతమైన ఐపీఎల్ ఫిఫ్టీ రికార్డును సమం చేశాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్‌తో స్టేడియంలోని అభిమానులను ఉర్రూతలూగించాడు.ఈ మ్యాచ్‌లో ఉర్విల్ మొత్తం 23 బంతులు ఎదుర్కొని 8 సిక్సర్లు, 2 ఫోర్ల సహాయంతో 282.6 స్ట్రైక్ రేటుతో 65 పరుగులు చేశాడు. గతంలో 2023 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ కోల్‌కతా నైట్ రైడర్స్‌పై 13 బంతుల్లోనే ఈ ఘనత సాధించగా, ఇప్పుడు ఉర్విల్ పటేల్ ఆ రికార్డును అందుకున్నాడు. అంతేకాకుండా, సీఎస్కే తరఫున అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ చేసిన బ్యాటర్‌గా కూడా సరికొత్త చరిత్ర సృష్టించాడు.సంజూ శాంసన్ ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన ఉర్విల్, ఆరంభం నుంచే లక్నో బౌలర్లపై విరుచుకుపడ్డాడు. అవేష్ ఖాన్ వేసిన ఓవర్లో మూడు సిక్సర్లు, ఆ తర్వాత దిగ్వేశ్ రాఠీ బౌలింగ్‌లో మూడు సిక్సర్లు, ఒక ఫోర్ బాదాడు. ముఖ్యంగా, ఐపీఎల్ చరిత్రలో ఇన్నింగ్స్ ఆడిన తొలి 8 బంతుల్లోనే ఆరు సిక్సర్లు బాదిన ఏకైక బ్యాటర్‌గా నిలిచాడు.హాఫ్ సెంచరీ పూర్తి కాగానే ఉర్విల్ తన పాకెట్ నుంచి ఒక చిన్న నోట్‌ను తీసి "ఇది నీకోసం నాన్న" (ఒష్ట్రఅం అం టశీతీ ఎశీబ, ఖుఎ) అని రాసి ఉన్న కాగితాన్ని ప్రదర్శించి తన ఇన్నింగ్స్‌ను తండ్రికి అంకితమిచ్చాడు. ఆ సమయంలో స్టేడియం మొత్తం "ఉర్విల్, ఉర్విల్" నినాదాలతో మార్మోగింది. ఉర్విల్ ఇన్నింగ్స్ సాయంతో పవర్‌ప్లేలో సీఎస్కే 97/1 స్కోరు చేసి, చెపాక్‌లో అత్యధిక పవర్‌ప్లే స్కోరు రికార్డును కూడా నెలకొల్పింది. చివరకు షాబాజ్ అహ్మద్ బౌలింగ్‌లో ఉర్విల్ ఔటైనప్పటికీ, సీఎస్కే భారీ స్కోరుకు పటిష్ఠమైన పునాది వేశాడు.

## సొంతగడ్డపై సీఎస్కే సూపర్ ఛేజింగ్... బ్యాటింగ్ లో ఉర్విల్ పటేల్ హీరోయిజం

చెపాక్‌లో లక్నోపై చెన్నై సూపర్ కింగ్స్ ఘన విజయం 204 పరుగుల భారీ లక్ష్యాన్ని 19.2 ఓవర్లలోనే ఛేదించిన సీఎస్‌కే 23 బంతుల్లో 65 పరుగులతో ఉర్విల్ పటేల్ విధ్వంసకర బ్యాటింగ్ లక్నో తరఫున 33 బంతుల్లో 85 పరుగులు చేసిన జోష్ ఇంగ్లిస్ ఐదు వికెట్ల తేడాతో గెలిచి పాయింట్ల పట్టికలో ముందుకు దూసుకెళ్లిన చెన్నై ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో భాగంగా చెన్నైలోని చెపాక్ స్టేడియంలో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌పై చెన్నై సూపర్ కింగ్స్ 5 వికెట్ల తేడాతో అద్భుత విజయం సాధించింది. పరుగుల వరద పారిన ఈ మ్యాచ్‌లో 204 పరుగుల భారీ లక్ష్యాన్ని చెన్నై జట్టు మరో నాలుగు బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది.టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన లక్నోకు ఓపెనర్ జోష్ ఇంగ్లిస్ (33 బంతుల్లో 85; 5 ఫోర్లు, 10 సిక్సర్లు) విధ్వంసకర ఆరంభాన్నిచ్చాడు. పవర్ ప్లేలోనే లక్నో స్కోరు 91 పరుగులకు చేరింది. అయితే ఇంగ్లిస్ ఔటైన తర్వాత లక్నో వరుసగా వికెట్లు కోల్పోయింది. చివర్లో షాబాజ్ అహ్మద్ (25 బంతుల్లో 43 నాటౌట్) రాణించడంతో లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగుల భారీ స్కోరు సాధించింది. చెన్నై బౌలర్లలో జేమీ ఓవర్టన్ 3 వికెట్లు పడగొట్టాడు.భారీ లక్ష్య ఛేదనలో చెన్నైకి శుభారంభం దక్కింది. సంజూ శాంసన్ (14 బంతుల్లో 28) మెరుపులు మెరిపించగా, అనంతరం క్రీజులోకి వచ్చిన ఉర్విల్ పటేల్ (23 బంతుల్లో 65; 2 ఫోర్లు, 8 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఐపీఎల్ రికార్డు సమం చేస్తూ, కేవలం 13 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (28 బంతుల్లో 42) అతనికి చక్కటి సహకారం అందించాడు. మధ్యలో కొన్ని వికెట్లు కోల్పోయి కాస్త తడబడినట్టు కనిపించినా, చివర్లో శివమ్ దూబే (7 బంతుల్లో 15లి), ప్రశాంత్ వీర్ (12 బంతుల్లో 17లి) ప్రశాంతంగా ఆడి జట్టుకు విజయాన్ని అందించారు



## ముంబై ఇండియన్స్ తో మ్యాచ్... టాస్ గెలిచిన ఆర్సీబీ




ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌లో టాస్ గెలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మొదట బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్న ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటిదార్ రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతోంది ఇరు జట్లలోనూ ఎలాంటి మార్పులు లేవని ప్రకటించిన కెప్టెన్లు ప్లేఆఫ్ రేసులో నిలవాలంటే రెండు జట్లకు ఈ మ్యాచ్‌లో గెలుపు అత్యంత కీలకం ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో ముంబై ఇండియన్స్ (ఎంఐ), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) మధ్య కీలక పోరుకు రంగం సిద్ధమైంది. రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటీదార్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. ఈ సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు రాయ్‌పూర్ ఆర్సీబీకి కొత్త హోమ్‌గ్రౌండ్‌గా మారింది. ఇరు జట్లూ తమ గత మ్యాచ్‌లలో ఆడిన ఆటగాళ్లతోనే బరిలోకి దిగుతుండటం విశేషం.వరుసగా రెండు ఓటములతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉన్న ఆర్సీబీ, ఈ మ్యాచ్‌లో గెలిచి ప్లేఆఫ్ అవకాశాలను పదిలం చేసుకోవాలని చూస్తోంది. మరోవైపు, పట్టికలో 9వ స్థానంలో ఉన్న ముంబై ఇండియన్స్‌కు ఇది దాదాపు నాకౌట్ మ్యాచ్. ఇక్కడి నుంచి ప్రతీ గెలుపు వారికి అత్యంత కీలకం. రెగ్యులర్ కెప్టెన్ హార్దిక్ పాండ్య ఇంకా గాయం నుంచి కోలుకోకపోవడంతో సూర్యకుమార్ యాదవ్ ముంబై జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు.టాస్ అనంతరం ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటిదార్ మాట్లాడుతూ, "మేం మొదట బౌలింగ్ చేస్తాం. పిచ్ బాగుంది, గట్టిగా ఉంది. అందుకే ఛేజింగ్‌కు మొగ్గు చూపుతున్నాం. గత ఓటముల గురించి ఆలోచించకుండా మా బలాలపై దృష్టి పెడతాం," అని తెలిపాడు. ముంబై కెప్టెన్ సూర్యకుమార్ స్పందిస్తూ, "మొదట బ్యాటింగ్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. బోర్డుపై పరుగులు ఉంచి ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచాలనుకుంటున్నాం" అని పేర్కొన్నాడు.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు: విరాట్ కోహ్లీ, జాకబ్ బెథెల్, రజత్ పటిదార్ (కెప్టెన్), జితేశ్ శర్మ (వికెట్ కీపర్), టిమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్, కృనాల్ పాండ్య, భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్, సుయాష్ శర్మ, రసిఖ్ సలామ్ దార్.లిఇంపాక్ట్ సబ్స్:లి దేవదత్ పడిక్కల్, జోర్డాన్ కాక్స్, మంగేష్ యాదవ్, వెంకటేశ్ అయ్యర్.ముంబై ఇండియన్స్: రోహిత్ శర్మ, ర్యాన్ రికెల్టన్ (వికెట్ కీపర్), నమన్ ధీర్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, విల్ జాక్స్, రాజ్ బావా, కార్బిన్ బాష్, దీపక్ చాహర్, జస్ప్రీత్ బుమ్రా, ఏఎం గజన్ఫర్.లిఇంపాక్ట్ సబ్స్:లి రఘు శర్మ, మయాంక్ రావత్, రాబిన్ మిన్జ్, శార్దూల్ ఠాకూర్, ట్రెంట్ బౌల్ట్.



# మొదట ఇంగ్లిస్, ఆఖర్లో షాబాజ్... చెన్నైకి లక్నో భారీ టార్గెట్

చెన్నైతో మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ భారీ స్కోరు 33 బంతుల్లో 85 పరుగులు చేసిన ఓపెనర్ జోష్ ఇంగ్లిస్ ఆఖర్లో మెరిసిన షాబాజ్ అహ్మద్.. 43 పరుగులతో నాటౌట్ చెన్నై సూపర్ కింగ్స్ ముందు 204 పరుగుల లక్ష్యం సీఎస్‌కే బౌలర్లలో జేమీ ఓవర్టన్‌కు మూడు వికెట్లు ఐపీఎల్ 2026లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ భారీ స్కోరు సాధించింది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో మొదట బ్యాటింగ్ చేసిన లక్నో.. ఓపెనర్ జోష్ ఇంగ్లిస్ (85) విధ్వంసకర ఆరంభం, ఆఖర్లో షాబాజ్ అహ్మద్ (43లి) మెరుపులతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లక్నోకు ఓపెనర్ జోష్ ఇంగ్లిస్ అదిరిపోయే ఆరంభం ఇచ్చాడు. ఆరంభం నుంచే చెన్నై బౌలర్లపై ఎదురుదాడికి దిగిన అతను బౌండరీలు, సిక్సర్లతో హోరెత్తించాడు. కేవలం 33 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లతో 85 పరుగులు చేసి విధ్వంసం సృష్టించాడు. దీంతో పవర్‌ప్లేలోనే లక్నో స్కోరు పరుగులు పెట్టింది. అయితే, ఇంగ్లిస్ ఔటయ్యాక లక్నో ఇన్నింగ్స్ నెమ్మదించింది. నికోలస్ పూరన్ (1), కెప్టెన్ రిషభ్ పంత్ (15), ఐడెన్ మార్క్‌రమ్ (6) తక్కువ స్కోర్లకే వెనుదిరగడంతో మధ్య ఓవర్లలో లక్నో తడబడింది.ఈ దశలో క్రీజులోకి వచ్చిన షాబాజ్ అహ్మద్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. ఆఖరి ఓవర్లలో దూకుడుగా ఆడిన అతను 25 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 43 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. హిమ్మత్ సింగ్ (17)తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పి జట్టు స్కోరును 200 దాటించాడు.చెన్నై బౌలర్లలో జేమీ ఓవర్టన్ 3 వికెట్లతో సత్తా చాటగా, అన్షుల్ కంబోజ్ 2 వికెట్లు పడగొట్టాడు. నూర్ అహ్మద్ పొదుపుగా బౌలింగ్ చేసి ఒక వికెట్ తీసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో గెలవాలంటే చెన్నై సూపర్ కింగ్స్ 204 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించాల్సి ఉంది.


# హీరోయిన్ల పారితోషికం తగ్గించడంపైనే ఫోకస్..
# హాట్ టాపిక్‌గా కృతిసనన్ కామెంట్స్



తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేని భామ కృతిసనన్. తెలుగులో చేసింది తక్కువ సినిమాలే అయినా టాలీవుడ్‌లో ఈ భామకున్న ఫ్యాన్ బేస్ ఎక్కువే అని చెప్పాలి. చాలా కాలంగా హిందీ సినిమాలకే పరిమితమైన ఈ ముద్దుగుమ్మ కాస్ట్ కటింగ్ కారణంగా హీరోయిన్లు ఎలా ప్రభావితం అవుతున్నారో చెప్పుకొచ్చింది కృతిసనన్. బడ్జెట్ నియంత్రణలో భాగంగా నిర్మాతలు మొదట హీరోయిన్ల పారితోషికం తగ్గించడంపైనే ఫోకస్ పెడుతున్నారని తాజాగా ఓ చర్చ నెట్టింట కొనసాగుతుంది. ఈ విషయమై కృతిసనన్ మాట్లాడుతూ.. మధ్య శ్రేణి (మిడ్ రేంజ్ హీరోయిన్లు) రెమ్యునరేషన్లను నిర్మాతలు పున: పరిశీలిస్తున్నారంది. అయితే ఇండస్ట్రీలో స్టార్ హీరోలకు ఇచ్చే భారీ రెమ్యునరేషన్లపై ఇప్పటికీ అతి తక్కువ స్థాయిలో చర్చ నడుస్తుందని చెప్పింది. కాస్ట్ కటింగ్ ఎఫెక్ట్ ప్రధానంగా హీరోయిన్లు, క్యారెక్టర్ ఆర్టిస్టులపైనే పడుతుందని అభిప్రాయపడ్డింది. అదే సమయంలో కేవలం టాప్ హీరోల రెమ్యునరేషన్లు తగ్గించుకుంటేనే మార్పు మొదలవుతుందని ఓ వర్గానికి చెందిన దర్శకనిర్మాతలు నమ్ముతున్నారని చెప్పుకొచ్చింది. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇదిలా ఉంటే బ్యాక్ టు బ్యాక్ బాక్సాఫీస్ ఫెయిల్యూర్స్ కారణంగా, థియేట్రికల్ రెవెన్యూ పడిపోవడం కారణంగా నిర్మాతలు ప్రొడక్షన్ ఖర్చులను తగ్గించుకోవాలని చూస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్.

### నాగబంధం హుక్ స్టెప్ చాలెంజ్‌కు రెడీనా..?
# అంటోన్న నభానటేశ్

చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తోంది ఇస్మార్ట్ భామ నభా నటేశ్. ఈ భామ వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం నాగబంధం . లీడింగ్ ప్రొడ్యూసర్ కమ్ డైరెక్టర్ అభిషేక్ నామా డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో పెదకాపు ఫేం విరాట్ కర్ణ హీరోగా నటిస్తుండగా.. ఐశ్వర్య మీనన్ సెకండ్ ఫీమేల్ లీడ్ రోల్ చేస్తోంది. అడ్వెంచరస్ మైథలాజికల్ డ్రామా నేపథ్యంలో వస్తున్న ఈ మూవీ టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. నాగబంధం నుంచి సురసుర హెక్ స్టెప్ చాలెంజ్‌లో జాయిన్ అవండి.. ఎక్జయిటింగ్ గిఫ్ట్‌లు అందుకోండి అంటూ మేకర్స్ నభానటేశ్ డ్యాన్సింగ్ వైబ్ వీడియోను షేర్ చేశారు. నాగబంధం సినిమాలోని సుర సుర సాంగ్‌కు అదిరిపోయే స్టెప్పులేసింది నభా నటేశ్. సంప్రదాయ లంగావోణీలో హొయలుపోతూ నభానటేశ్ చేసిన డ్యాన్స్ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్, నిక్ స్టూడియోస్, తారక్ సినిమాస్ బ్యానర్లపై అభిషేక్ నామా, కిశోర్ అన్నపురెడ్డి, లక్ష్మి ఐరా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో వస్తోన్న నాగబంధం చిత్రాన్ని తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల చేయనున్నారు. టాలీవుడ్ నుంచి పాన్ ఇండియా స్థాయిలో సినిమాలు తెరకెక్కించి డెవిల్ తర్వాత అభిషేక్ నామా నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. పద్మనాభస్వామి, పూరీ జగన్నాథ్ ఆలయాల్లో గుప్త నిధుల ఆవిష్కరణల స్ఫూర్తిగా వస్తోన్న ఈ చిత్రంలో వచ్చే క్లైమాక్స్ ఇదివరకెన్నడూ చూడని విధంగా ఉండబోతుందట. గుప్తనిధులు, వాటికి రక్షణగా ఉన్నట్టుగా అగ్రెసివ్ లుక్‌లో ఉన్న కోబ్రా పోస్టర్ ఇప్పటికే సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది.




# 'పవన్ కల్యాణ్ పేరు వెనుక ఓ కథ ఉంది..
## భార్య ముందు బలాదూర్ అని చెప్పే ప్రయత్నమే పురుష '

వీరు ఉలవల పవన్ కళ్యాణ్ హీరోగా డెబ్యూ ఇస్తున్న చిత్రం పురుష: ప్రతీ మగాడి యుద్ధం (విజయం) వెనుక ఓ ఆడది ఉంటుంది. స్వేచ్ఛ కోసం భర్త చేసే అలుపెరుగని పోరాటం.. అంటూ సరికొత్త కాన్సెప్ట్‌తో వస్తోన్న ఈ మూవీలో సప్తగిరి, కసిరెడ్డి రాజకుమార్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. వైష్ణవి కొక్కుర, విషిక, హాసిని సుధీర్ ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ఫ్యామిలీ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రాన్ని మే 22న గ్రాండ్‌గా విడుదలచేస్తున్నట్టు ప్రకటించారని తెలిసిందే. ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి సినిమా విశేషాలు పంచుకున్నారు. పాపులర్ యాక్టర్ సప్తగిరి మాట్లాడుతూ.. ఈ అబ్బాయి పవన్ కల్యాణ్ అనే పేరు పెట్టుకున్నాడు. దాని వెనుక ఒక కథ కూడా ఉంది. వీళ్ల నాన్న పవన్‌కల్యాణ్‌కు పెద్ద అభిమాని. తమ్ముడు సినిమా చూసిన తర్వాత ఈయన పుట్టాడు కాబట్టి.. పవన్‌కల్యాణ్ అభిమాని కాబట్టివాళ్లు నాన్న ఈ అబ్బాయికి పవన్‌కల్యాణ్ అనే పేరు పెట్టారన్నాడు. థియేటర్లకు జనాలు రావడమే కష్టమైన ఈ రోజుల్లో వాళ్ల అబ్బాయి మీద ప్రేమతో భారీ బడ్జెట్ పెట్టి మా అబ్బాయినిస్క్రీన్‌పై నేను హీరోగా చూడాలని ఎంతో ఇష్టపడి ఆయన కష్టపడి సంపాదించిన డబ్బును ఈ సినిమా కోసం పెట్టారు. ఈ పవన్ కల్యాణ్‌కు మంచి భవిష్యత్ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నాడు. ఉప్పుకర్పూరంబు నొక్క పోలికనుండు.. చూడ చూడ రుచుల జాడవేరు.. పురుషులందు పుణ్య పురుషులు వేరయా.. విశ్వదాభిరామ వినుర వేమ అనే పద్యాన్ని చెప్పిన సప్తగిరి.. పురుషులందు పుణ్య పురుషులైనా. మహాబలులైనా. ధైర్యవంతులైనా.. గండరగండులైనా.. ఎలాంటి వారైనా సరే భార్య ముందు బలాదూర్ అని చెప్పే ప్రయత్నమే ఈ సినిమా అన్నాడు. ఈ రోజుల్లో సినిమా రావాలంటే ఆ డైరెక్టర్ అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్ చేశాడని డైరెక్టర్‌కు పేరొస్తేనే జనాలు లోపలికి వస్తున్నారు. ఆ స్థితిలో ఉన్నాం కాబట్టి ఈ సినిమా మొత్తం మా వీరు ఉలవలపై ఆధారపడి ఉంది. ఆయన తప్పకుండా తన మార్క్‌ను చూపించే ప్రయత్నం చేశారు. మేం మొన్ననే సినిమా చూశామన్నాడు సప్తగిరి. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఈ మూవీ మొదలైనప్పుడు సప్తగిరి అన్నను, కసిరెడ్డి అన్నను లేదా బయట ఏదైనా సందర్భంలో ఎవరైనా సెలబ్రిటీని చూసినప్పుడు లైవ్‌లో చూశామన్నా ఫీలింగ్ వచ్చేది. అలాగే ఈ రోజు మీ అందరినీ లైవ్‌లో చూస్తున్నందుకు నాకు చాలా సంతోషంగాఉంది. పురుష మే 22న విడుదలవుతుంది. దానికి మీ అందరి సపోర్ట్ అయితే మాకు చాలా అవసరం. డైరెక్టర్ వీరు అన్న ఎక్కడా కూడా నేను కొత్తోడినన్న భయం క్రియేట్ చేయకుండా.. నేను బయట కూడా ఎక్కువ మాట్లాడే వాడిని కాదు.. డైరెక్టర్ నన్ను దాంట్లో నుంచి బయటకు తీసుకొచ్చి నన్ను ఎక్కడా కూడా ఇబ్బంది పడనీయకుండా చాలా ప్రేమగా సొంత తమ్ముడిని చూసుకున్నట్టు చూసుకొని ఈ సినిమా పూర్తి చేశారన్నాడు. పురుషలో వెన్నెల కిశోర్, వీటీవీ గణేశ్, అనంత్ శ్రీరామ్, రాజీవ్ కనకాల, పమ్మి సాయి, మిర్చి కిరణ్, గబిరాక్, అనైరా గుప్తా కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రవణ్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని బత్తుల సరస్వతి సమర్పణలో కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బత్తుల కోటేశ్వర రావు నిర్మిస్తున్నారు.

# ప్రభాస్ స్పిరిట్ కొత్త షెడ్యూల్ రేపే షురూ కానుందా..?

గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ అభిమానులను ఎంటర్‌టైన్ చేసేందుకు బ్యాక్ టు బ్యాక్ సినిమాలను ట్రాక్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ స్పిరిట్ (రాజూఅతీత్). యానిమల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా డైరెక్ట్ చేస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీకి సంబంధించి ఏదో ఒక వార్త నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది. తాజా రిపోర్ట్స్ ప్రకారం స్పిరిట్ కొత్త షెడ్యూల్ రేపు షురూ కానుందట. ప్రభాస్, వివేక్ ఒబెరాయ్ మధ్య వచ్చే హై ఆక్టేన్ ఫైట్ సీక్వెన్స్‌ను ఈ షెడ్యూల్‌లో షూట్ చేయనున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు సుమారు 2 నెలలపాటు సుదీర్ఘంగా ఈ షెడ్యూల్ కొనసాగనుందట. ఇందులో ప్రభాస్ తొలిసారి పోలీసాఫీసర్‌గా నటిస్తుండటంతో అభిమానుల్లో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. హై ఓల్టేజీ కాప్ డ్రామా నేపథ్యంలో రాబోతున్న ఈ మూవీలో యానిమల్ ఫేం తృప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తోంది. సందీప్ రెడ్డి వంగా హోం బ్యానర్ భద్రకాళి పిక్చర్స్, టీ సిరీస్‌తో కలిసి సంయుక్తంగా తెరకక్కిస్తున్న ఈ చిత్రానికి హర్షవర్ధన్ రాణే సంగీతం అందిస్తున్నాడు. స్పిరిట్‌లో బాలీవుడ్ యాక్టర్ వివేక్ ఒబెరాయ్ విలన్‌గా నటిస్తున్నాడు. ఇక పాపులర్ సౌత్ కొరియన్ యాక్టర్ (డాన్ లీ) మడాంగ్‌సియోక్ (మీఖణశీఅస్త్రూవశీని) విలన్‌గా నటిస్తున్నాడని వార్తలు రాగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన వస్తే క్లారిటీ వచ్చే అవకాశముంది.





# చిత్రసీమలో విషాదం..
## రోడ్డుప్రమాదంలో హీరో, సినిమాటోగ్రాఫర్ దుర్మరణం..!

తెలుగు చిత్రసీమలో విషాదం నెలకొంది. ఔటర్ రింగ్ రోడ్డు రోడ్డు ప్రమాదంలో హీరో భరత్ కాంత్, సినిమాటోగ్రాఫర్ త్రిలోక్ దుర్మరణం చెందారు. బొంగులూరు గేట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో భరత్, త్రిలోక్ ఇద్దరూ అక్కడిక్కడే మృతి చెందారు. నెల్లూరు నుంచి హైదరాబాద్ వస్తున్న వీరి కారును వెనకాల నుంచి కంటైనర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రగాయాలతో ఇద్దరూ మృత్యువాత పడ్డారు. ఇటీవల విడుదలైన 'టాలెంట్ 'సినిమాలో హీరోగా నటించిన భరత్ కాంత్ పలు తెలుగు, హిందీ వెబ్ సిరీస్‌లోనూ నటించాడు. త్రిలోక్ సైతం టాలీవుడ్‌లో సినిమాటోగ్రాఫర్‌గా పనిచేశాడు. అయితే.. దురదృష్టవశాత్తూ ఇద్దరూ కారులో నెల్లూరు వెళ్లి తిరిగి వస్తుండగా ఔటర్ రింగ్ రోడ్డు ప్రమాదం జరిగింది. వీరి కారును కంటైనర్ వెనక నుంచి ఢీకొట్టింది. దాంతో, ఎంతో ఉజ్వల భవిష్యత్తున్న త్రిలోక్, భరత్ ప్రాణాలు కోల్పోయారు.



# వ్యాఖ్యాతగా మారిన శిల్పా శెట్టి..
# జీ5లో వస్తున్న 'మా హై నా'!




బాలీవుడ్ నటి శిల్పా శెట్టి కుంద్రా వ్యాఖ్యాతగా 'మా హై నా' అనే సరికొత్త హిందీ కామెడీ కుకింగ్ షో త్వరలో ప్రారంభం కాబోతుంది. ఈ మేరకు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జీ5 ఆదివారం అధికారిక ప్రకటనను విడుదల చేసింది. మొత్తం పది ఎపిసోడ్ల పాటు సాగే ఈ సిరీస్‌లో ఆరుగురు సినీ సెలబ్రిటీలు తమ తల్లులతో కలిసి పాల్గొనబోతున్నారు. లిల్ ఫ్రోడో ప్రొడక్షన్స్ హౌస్ నిర్మిస్తున్న ఈ షోలో నేటి తరం యువత జీవనశైలికి మరియు తల్లుల సాంప్రదాయ ఆలోచనలకు మధ్య ఉన్న అనుబంధాన్ని వంటగది వేదికగా ఆసక్తికరంగా చూపించనున్నారు.

ఈ కార్యక్రమంలో సునీతా అహుజా-టీనా అహుజా, ఊర్వశి ధోలాకియా-క్షితిజ్ ధోలాకియా, తాన్య మిట్టల్-సునీతా మిట్టల్, గుల్లు-మునేష్ తన్వర్, షాహిదా అన్సారీ-అఫ్షాన్, మరియు భాగ్యశ్రీ శర్మ-రింజు శర్మలు జంటలుగా సందడి చేయబోతున్నట్లు తెలుస్తుంది. వంటలు చేస్తూనే ఒకరికొకరు ఎదురయ్యే భావోద్వేగాలు, చిన్నపాటి గొడవలు మరియు జ్ఞాపకాలను ఈ షో కళ్లకు కట్టనుంది. యువతకు మరియు వారి తల్లులకు మధ్య ఉండే ప్రత్యేక బంధాన్ని సరికొత్త కోణంలో చూపించడమే ఈ షో ఉద్దేశమని జీ5 హిందీ బిజినెస్ హెడ్ కావేరి దాస్ తెలిపారు. శిల్పా శెట్టి తనదైన శైలిలో ఈ షోకు మరింత వినోదాన్ని జోడించనున్నారని నిర్మాతలు నీతి మరియు ప్రీతి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వినోదాత్మక కార్యక్రమం త్వరలోనే జీ5లో ప్రసారం కానుంది.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656